


మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 261 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | ఆదివారం 21 సెప్టెంబర్ 2025 | వెల : 2-00

# చెత్త రాజకీయాలను ఊడ్చేస్తా





- రౌడీయిజం, నేరాలు చేస్తే ఊరుకునేది లేదు
- పల్నాడులో సీఎం చంద్రబాబు హెచ్చరిక
- మాచర్లలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం
- 2026 జూన్‌కు ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్
- ఉద్యమంలా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం
- స్వచ్ఛాంధ్ర సేవలో ఐదు కోట్ల మంది భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి పిలుపు
- చెరువు వద్ద చీపురు పట్టి చెత్త తొలగింపు

**మాచర్ల, స్వర్ణసాగరం**

"గత ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వదిలేసిపోయింది. చెత్తపై పన్ను వేసింది. మేం అధికారంలోకి రాగానే చెత్తపన్ను తొలగించాం. ఆ చెత్తను క్లీన్ చేసే బాధ్యతను తీసుకున్నాను. రాష్ట్రంలో చెత్తనే కాదు, చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తా. రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే ఊరుకునేది లేదు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. శనివారం పల్నాడు జిల్లా మాచర్లలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. మాచర్ల చెరువు వద్ద పేరుకుపోయిన చెత్తను మున్సిపల్ కార్మికులతో కలసి చీపురు పట్టి తొలగించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్‌ను 2026 జూన్ నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతానని ప్రకటించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని ఉద్యమంలా అమలు చేస్తామని అన్నారు. స్వచ్ఛాంధ్ర సేవా కార్యక్రమంలో ఐదు కోట్ల మంది భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ ఫ్రీ నినాదాన్ని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. పచ్చదనం పెంపులో ప్రతీ పౌరుడు భాగస్వామి కావాలని కోరారు. మున్సిపల్ శాఖ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి పరిశుభ్రమైన నగరాలు, గ్రామీణ ప్రాంతాల కోసం పనిచేస్తున్నారని అన్నారు. గత పాలకులు వదిలేసి వెళ్లిన 85 లక్షల టన్నుల చెత్తను అక్టోబరు 2వ తేదీ కంటే ముందుగానే 100 శాతం క్లియర్ - మిగతా 3లో



## ఆత్మనిర్భరతే ఏకైక పరిష్కారం

- మన అతిపెద్ద శత్రువు..
- ఇతర దేశాలపై ఆధారపడటమే
- చిప్స్ నుంచి షిప్స్ వరకు స్వదేశీ
- ఉత్పత్తులకు పెద్దపీట వేయాల్సిందే
- గుజరాత్ పర్యటనలో మోదీ

2



## ఓట్ చోరీపై త్వరలో హైడ్రోజన్ బాంబ్

- రాహుల్ నోట మళ్లీ అదేమాట
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓట్ చోరీ చేసి గెలిచారనడంలో ఎవరికీ సందేహం లేదు
- ఇందుకు సంబంధించిన సాక్ష్యాలతో కూడిన హైడ్రోజన్ బాంబును త్వరలోనే బహిర్గతం చేస్తాం
- తాను ఆధారాలు లేకుండా ఏదీ మాట్లాడు

## ఐఏఎస్‌లకు పోస్టింగ్‌లు, బదిలీలు



- ఏపీ జెన్‌కో ఎండీగా ఎస్.నాగలక్ష్మి
- ఎక్సైజ్, ప్రొహిబిషన్ డైరెక్టర్‌గా చామకూరి శ్రీధర్
- ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్

3



## మూడు విభాగాల్లో రాష్ట్రానికి స్కోచ్ అవార్డులు

- పోటీ పరీక్షల్లో బీసీ యువతకు ఉచిత శిక్షణకు అవార్డు అందుకున్న మంత్రి సవిత
- డిజిటల్ టికెట్ల జారీ ప్రక్రియకు ఆర్టీసీకి.. పేదరిక నిర్మూలనలో విశిష్ట సేవలకు మెప్మాకు పురస్కారాలు

## 60 రోజుల్లో దేశం విడిచి వెళ్లండి

- సిరియా వలసదారులకు అమెరికా ఆదేశం
- సిరియా వలసదారులకు కల్పిస్తున్న తాత్కాలిక రక్షణ హోదాను రద్దు
- 2012 నుంచి దాదాపు 6 వేలకు పైగా సిరియా వలసదారులు ఈ రక్షణ పొందుతున్నట్లు అంచనా.
- లేదంటే అరెస్టులు చేస్తామని హెచ్చరిక

2

# హెచ్-1బీ పిడుగు



- వార్షిక వీసా ఫీజు లక్ష డాలర్లకు పెంపు
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన నిర్ణయం
- భారత ఐటీ ఉద్యోగులపై పెను ప్రభావం
- టెక్ కంపెనీల్లో కలవరం
- తక్షణం యూఎస్‌కు వచ్చేయాలంటూ ఉద్యోగులకు ఈ మెయిల్స్
- దీంతో విమానాశ్రయాల్లో రద్దీ
- భారీగా పెరిగిన విమాన టికెట్ రేట్లు
- ఈ నిర్ణయం కొత్త వీసాదారులకు మాత్రమే
- వివరణ ఇచ్చిన వైట్‌హౌస్
- ఈ గందరగోళాన్ని అమెరికా పరిష్కరిస్తుందని భావిస్తున్నాం: భారత్

3

**న్యూయార్క్/వాషింగ్టన్, స్వర్ణసాగరం**

అత్యుత్తమ నైపుణ్యాలున్న వ్యక్తులను అమెరికాకు రప్పించేందుకు హెచ్-1బీ వీసా పథకం తెచ్చాం. ఇది దుర్వినియోగం అవుతోంది. తక్కువ వేతనాలు, తక్కువ నైపుణ్యం ఉన్న వారు అమెరికాకు వస్తున్నారు. వీసా మోసాలకు, మనీలాండరింగ్ లాంటి కార్యకలాపాలకూ ఈ పథకం వేదికవుతోంది. ఉత్తర్వులో ఏముందంటే... అమెరికాలోకి ప్రవేశించే హెచ్1-బీ వీసాదార్ల పిటిషన్లను నియంత్రిస్తున్నాం. నిబంధనలకు లోబడి లక్ష డాలర్లు చెల్లించిన వారి పిటిషన్లను అనుమతిస్తాం. ఈ నిబంధనలు అమెరికా కాలమానం ప్రకారం శనివారం అర్ధరాత్రి దాటాక 12.01 గంటల నుంచి ఏడాది పాటు అమల్లో ఉంటాయి. ప్రస్తుతం అమెరికా బయట - మిగతా 3లో

# సభకు రాకపోతే.. సభ్యత్వాలు రద్దు చేస్తారా

- ఆ నిబంధన ఎక్కడుందో చెప్పమనండి
- ఎమ్మెల్యేలు, ఎంపీలు... అందరం రాజీనామా చేసేద్దాం
- గైర్హాజరయ్యా జీతాలు తీసుకుంటున్నామని
- స్పీకర్ పదేపదే అంటూ కించపరుస్తున్నారు
- మీరు సభకు పోతానంటే నేను ఒద్దన్నానా..!
- మాజీ మంత్రి పెద్దిరెడ్డితో కలసి వెళ్లండి
- ప్రతిపక్షానికి ఎంత సమయం ఇస్తారో తేల్చుకోండి
- వైసీపీఎల్పీ సమావేశంలో జగన్మోహన్‌రెడ్డి



**అమరావతి, స్వర్ణసాగరం**

'శాసన సభకు రాకపోతే సభ్యత్వాలు రద్దు చేస్తారా? ఏం చేస్తారో చేయమనండి చూద్దాం. 11 ఎమ్మెల్యేలతోపాటు, నలుగురు ఎంపీలూ రాజీనామా చేసేద్దాం' అని మాజీ సీఎం జగన్ అన్నారు. ఈ నెల 18న తాడేపల్లి నివాసంలో ఆయన అధ్యక్షతన వైసీపీఎల్పీ సమావేశం జరిగింది. ఆ సందర్భంగా పలువురు ఎమ్మెల్యేలు మాట్లాడుతూ, శాసన సభ సమావేశాలకు రాకపోతే సభ్యత్వాలు రద్దు చేస్తామంటూ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ పదేపదే చేస్తున్న ప్రకటనలను ప్రస్తావించారు. దానిపై వైసీపీ అధినేత స్పందించారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు జగన్ స్పందన ఇలా ఉంది. "శాసనసభకు సభ్యులు గైర్హాజరైతే సభ్యత్వాలు రద్దు చేయాలన్న నిబంధన ఎక్కడుంది? 'సభకు రాకుండానే కొందరు సభ్యులు హాజరుపట్టీలో సంతకాలు చేసి జీతాలు తీసుకుంటున్నారు' అంటూ స్పీకర్ అయ్యన్న ఎమ్మెల్యేలను కించపరచేలా పదే పదే అసెంబ్లీలోనూ, బయట మాట్లాడుతున్నారు. శాసనసభకు రాకుండానే సంతకాలు ఎందుకు చేస్తారు?

- మిగతా 3లో

# ఎరువులు దుకాణదారులతో వ్యవసాయ కార్యాలయం నందు సమావేశం

వరదయ్యపాలెం స్వర్ణసాగరం సెప్టెంబర్ 20
కలెక్టర్ ఆదేశం మేరకు సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ సుబ్రమణ్యం వరదయ్యపాలెం మండలం లోని ఎరువులు దుకాణ దారులతో వ్యవసాయ కార్యాలయం నందు సమావేశమై క్రింది విధి విధానాలు పాటించాలని సూచించారు.

1. పాస్ బుక్ జిరాక్స్ తప్పకుండా తీసుకొని దానిపైన రైతు యొక్క ఆధార్ నెంబరు ఫోన్ నెంబరు రాయాలి అది ఎవరు వచ్చినా ఈ పాస్బుక్ కి ఫలానా తారీఖున ఇన్ని బస్తాలు ఇచ్చినట్టు ఉండాలి
2. రైతు ఒరిజినల్ ఆధార్ తీసుకుని ఉండాలి
3. టాప్ 20 బయ్యర్స్ కి 50 వేల రూపాయలు ఫైన్ వేస్తారు
4. విజిలెన్స్ అధికారులు గాని వ్యవసాయ శాఖా వచ్చినప్పుడు మీరు పాస్ బుక్ జిరాక్స్ తప్పకుండా వారికి చూపించాలి
5. ఒకవేళ పాస్బుక్ జిరాక్స్ చూపించకపోతే మీ లైసెన్స్ క్యాన్సిల్ చేస్తారని నిర్ణయాలు తీసుకున్నారు 6. ఇతర జిల్లాలకి ఎరువులు ఇవ్వకూడదు ఎందుకంటే అది వేరే డిస్టిక్ కాబట్టి ఒకవేళ ఇచ్చిన ఎడల మీ పైన యాక్షన్ తీసుకోబడును.
7.ఈ పాస్ మిషన్/బిల్ బుక్ లో బిల్లు వేసిన తర్వాత మాత్రమే ఎరువులు రైతులకి అందజేయాలి (ఎవరైనా బిల్లు లేకుండా ఈ పాస్ మిషన్లో ఎంట్రీ చేయకుండా ఇచ్చినయడల వారి పైన తగు చర్యలు తీసుకొనబడును)
8.ప్రస్తుతం వరి నారు దశలో ఉన్నందువలన రైతులకి ఈ సమయంలో యూరియా అవసరం మేరకే పంపిణీ చేయవలెను.
9. ఎరువులు కొనుగోలు వివరం మరియు అమ్మకం వివరాలు విధిగా డైలీ రిపోర్ట్ వ్యవసాయ అధికారికి సమర్పించాలి .
10. రైతులు ఎవరూ ఆందోళన చెందనవసరం లేదని, రైతు సేవా కేంద్రాలలో కూడా యూరియా అందుబాటులో ఉంచుతామని వారు తెలియజేసారు .ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి గౌరి, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్ మరియు ఎరువుల డీలర్లు , రైతులు పాల్గొన్నారు.



# ఇరిగినేని తిరుపతి నాయుడు రాజకీయ జీవితం ఎంతో స్ఫూర్తిదాయకం

కనిగిరి స్వర్ణ సాగరం సెప్టెంబర్ 20
మాజీ శాసనసభ్యులు ఇరిగినేని తిరుపతి నాయుడు 87వ జయంతి సందర్భంగా కనిగిరి పట్టణంలోని పామూరు సెంటర్ నందు ఇరిగినేని తిరుపతి నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈరిగినేని వెంకట నర్సయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా ఇరిగినేని తిరుపతి నాయుడు శిష్యులు, అనుచరులు మరియు అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇరిగినేని నరసయ్య మాట్లాడుతూ తిరుపతి నాయుడు గారి మరో జయంతి నాటికి కాంస్య విగ్రహం ఏర్పాటు చేసుకునే లాగా మున్సిపాలిటీ వారు స్థలం చూపాలని కోరారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ (%ణజజ%) అధ్యక్షులు శ్రీ షేక్ సైదా మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన తిరుపతి నాయుడు పేదల కష్టాలు తెలిసిన రాజకీయ నాయకుడు అని, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ, తనని కలవడానికి వచ్చిన ప్రతి వ్యక్తికి అన్నం పెట్టి పంపే గొప్ప నాయకుడు అని అన్నారు. కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ గఫూర్ మాట్లాడుతూ తిరుపతి నాయుడు ఒక రాజకీయ నాయకుడు కాదు ఆయన ప్రజా నాయకుడు, ఎంతో మంది చేత రాజకీయ ఓనమాలు దిద్దించి, అనేక మంది నాయకులను తయారు చేసారు అని అన్నారు. కనిగిరి నియోజకవర్గంలోని ప్రజల హృదయాలలో ఒక చెరగని ముద్ర తిరుపతి నాయుడు వేసుకున్నారు అని అన్నారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలను చేరదీసిన గొప్ప నాయకుడు ఇరిగిని తిరుపతి నాయుడు అని కొనియాడారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మరియు బదిరుల పాఠశాలలో పండ్ల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఇరిగినేని తిరుపతి నాయుడు కుమారుడు, పారిశ్రామికవేత్త ఇరిగినేని రవి, బొట్లగూడూరు గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త కోటపాటి జనార్ధన్ రావు , బొట్టు , డిష్ జిలాని, మరియు ఇరిగినేని తిరుపతి నాయుడు గారి అభిమానులు, గుర్రం వెంకటేశ్వర్లు, చంద్రశేఖరపురం మాజీ ఎంపీపీ భువనగిరి వెంకటయ్య , కనిగిరి కోర్టు ప్రముఖ న్యాయవాది లాయర్ సుబ్రహ్మణ్యం, KKC రాష్ట్ర చైర్మన్ మరియు దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ కైపు వెంకట కృష్ణా రెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ పాలపర్తి విజేష్ రాజ్, గిద్దలూరు కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ పగడాల రంగ స్వామి, కాంగ్రెస్ మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఫీ అహ్మద్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోరంట్ల కోటేశ్వరరావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కొండ్రగుంట సుబ్బారావు, CPI నాయకులు రవీంద్రా, కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జిల్లా పరిషత్ మాజీ కోప్షన్ మెంబర్ షరీఫ్, నూర్ బాషా సంఘం రాష్ట్ర నాయకులు బారా ఇమాం, జకరయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రసాద్, యూత్ కాంగ్రెస్ నాయకులు వేల్పుల రాజశేఖర్, కనిగిరి మండల పార్టీ అధ్యక్షుడు షేక్ మహబూబ్ పేరా, HM పాడు మండల అధ్యక్షులు కోటేశ్వర రావు, పిసిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలకొండపాడు మాజీ సర్పంచి నెలకుర్తి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# హెచ్-1బీ పిడుగు

-మొదటిపేజీ తరువాయి
ఉన్నవారు లక్ష డాలర్లు చెల్లించకపోతే వారి హెచ్-1బీ పిటిషన్లను 12 నెలల వరకు పరిశీలించం.

అమెరికాలో ఉద్యోగం చేద్దామని కలలు కంటున్న భారతీయులు సహా ప్రపంచంలోని వివిధ దేశాల వారికి పిడుగులాంటి వార్త. హెచ్-1బీ వీసాల వార్షిక దరఖాస్తు రుసుమును లక్ష డాలర్ల (సుమారు రూ.88 లక్షలు)కు పెంచుతూ ట్రంప్ యంత్రాంగం సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ భారీ పెంపునకు సంబంధించిన కార్యనిర్వాహక ఉత్తర్వులపై అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం సంతకాలు చేశారు. భారత్‌లో, అందునా తెలుగు రాష్ట్రాలను తీవ్రంగా ప్రభావితం చేసే ఈ నిర్ణయం ఈ నెల 21 నుంచి ఒక ఏడాది పాటు అమల్లో ఉండనుంది. ఇది భారత్‌నే కాదు.. చైనా సహా పలు దేశాలనూ ప్రభావితం చేయనుంది. వార్షిక ఫీజు పెంపుతో ఉద్యోగులతో పాటు టెక్ కంపెనీలూ తీవ్ర ఆందోళనకు గురవుతున్నాయి. ఇతర దేశాల్లో ఉన్న హెచ్-1బీ వీసాదారులు తక్షణమే అమెరికాకు తిరిగి రావాలని ఇమ్మిగ్రేషన్ అటార్నీలు సూచనలు జారీచేస్తున్నారు. భారత కాలమానం ప్రకారం వీరంతా ఆదివారం ఉదయం 9.30 గంటలకల్లా అమెరికా చేరుకోవాలని, లేకపోతే.. పెంచిన హెచ్-1బీ వార్షిక ఫీజు ప్రకారం రూ.88 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని వార్తలు రావడంతో అగ్రరాజ్యానికి వెళ్లే విమానాల కోసం హెచ్-1బీ వీసాదారులు భారీస్థాయిలో విమానాశ్రయాలకు చేరుకుంటున్నారు. మరోవైపు అమెరికాలో అలజడి రేగుతోంది. పండుగలకు భారత్ వెళ్లాలనుకొనే వారు తమ ప్రయాణాలను రద్దు చేసుకుంటున్నారు. విమానాలు ఎక్కిన వారు కూడా దిగిపోతున్నారు. లక్ష డాలర్ల ఫీజు పెంపుపై అయోమయం నెలకొనడంతో వైట్‌హౌస్ వివరణ ఇచ్చింది. కేవలం కొత్త వీసాదార్లకు మాత్రమే ఈ ఫీజు వర్తిస్తుందని తెలిపింది. "నైపుణ్యమున్న అంతర్జాతీయ ఉద్యోగులను తీసుకొనే సంస్థలు ఏటా ప్రతి ఉద్యోగికి ఈ వీసా ఫీజు కింద ఆరు సంవత్సరాల వరకు లక్ష డాలర్లు చెల్లించాలి. ఈ ఫీజు కొత్త దరఖాస్తుదారులకు మాత్రమే వర్తిస్తుంది" అని వైట్‌హౌస్ ప్రతినిధి తెలిపారు.

**అందుకే ఈ నిర్ణయం: ట్రంప్**
హెచ్-1బీ వీసా పథకం తీవ్రంగా దుర్వినియోగం అవుతోందని ఫీజు పెంపు ఉత్తర్వులపై సంతకం చేస్తూ ట్రంప్ పేర్కొన్నారు. దేశ భద్రతకే ముప్పుగా పరిణమించిందని అన్నారు. హెచ్-1బీ వీసాల మాటున కొన్ని సంస్థలు మోసాలకు పాల్పడుతున్నాయని తెలిపారు. అత్యంత నైపుణ్యం కలిగిన వ్యక్తులే తమ దేశానికి రావాలని కోరుకుంటున్నట్లు వ్యాఖ్యానించారు. ఈ చర్యను టెక్ పరిశ్రమ వ్యతిరేకించబోదని చెప్పారు.

**సింహభాగం భారతీయులే**
1990లో అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణుల కోసం హెచ్-1బీ వీసాను తీసుకొచ్చారు. యూఎస్‌లోని టెక్నాలజీ కంపెనీలు విదేశీ నిపుణుల కోసం ఇవి జారీ చేస్తాయి. హెచ్-1బీ వీసాదారుల్లో ఇండియాకు 71 శాతం వాటా, చైనాకు 11.7 శాతం వాటా ఉంది. ఈ ఫీజు పెంపు నేరుగా మన ఐటీ ప్రొఫెషనల్స్‌పై ప్రభావం చూపనుంది. ఇన్ఫోసిస్, టీసీఎస్, విప్రో, కాగ్నిజెంట్, హెచ్‌సీఎల్ వంటి కంపెనీలు ప్రతి సంవత్సరం వేలాది ఉద్యోగులను అమెరికాకు పంపుతున్నాయి. ఇప్పుడు ఒక్కో ఉద్యోగి కోసం దాదాపు రూ.88 లక్షలు ఖర్చు చేయడం ఆర్థికపరంగా భారంగా మారనుంది.

**తక్షణం తిరిగి వచ్చేయండి**
అమెరికా బయట ఉన్న హెచ్-1బీ వీసాదారులు ఆదివారం ఉదయం 9.30 గంటల్లోపు అగ్రరాజ్యానికి చేరుకోవాలని, లేకపోతే లక్ష డాలర్లు (రూ.88 లక్షలు) చెల్లించాల్సి ఉంటుందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఇతర దేశాల్లో ఉన్న హెచ్-1బీ వీసాదారులు తక్షణమే అమెరికాకు చేరుకోవాలని మైక్రోసాఫ్ట్, మెటా వంటి టెక్ సంస్థలు తమ ఉద్యోగులకు ఆదేశాలు జారీచేసినట్లు తెలుస్తోంది. ఇతర దేశాల్లో ఉన్న హెచ్-1బీ, హెచ్-4 వీసాదారులు ఈ నెల 21 లోపు అమెరికాకు తిరిగిరావాలని కోరుతూ మైక్రోసాఫ్ట్ కూడా తమ ఉద్యోగులకు అడ్వైజరీ జారీ చేసినట్లు తెలుస్తోంది. అమెరికాలోనే విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు మంచి భవిష్యత్తు కోసం అక్కడే పనిని కొనసాగించాలని మైక్రోసాఫ్ట్ సూచించినట్లు తెలుస్తోంది. మరో దిగ్గజ సంస్థ మెటా కూడా తమ ఉద్యోగులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. పని లేదా సెలవుల కోసం ఇతర దేశాలకు వెళ్లిన హెచ్-1బీ వీసా కలిగి ఉన్న తమ ఉద్యోగులు 24 గంటల్లోగా అమెరికాకు తిరిగి వచ్చేయాలని ఆదేశాలు ఇచ్చింది. అమెరికాలో ఉంటున్న హెచ్-1బీ, హెచ్-4 ఉద్యోగులు రెండు వారాలు పాటు ఇతర దేశాలకు వెళ్లొద్దని సూచించింది.

**ధనవంతులకు 'గోల్డ్ కార్డ్'**
హెచ్-1బీ వీసాదారులకు వార్షిక ఫీజు భారీగా పెంచిన ట్రంప్.. ధనవంతులైన విదేశీయుల కోసం 'గోల్డ్ కార్డ్' పథకం తెచ్చారు. ఇందులో చేరాలనుకొనే వ్యక్తులు 1 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.8.81 కోట్లు) అమెరికా ట్రెజరీకి బహుమతిగా చెల్లించాలి. వారినేదైనా కార్పొరేషన్ స్పాన్సర్ చేస్తే రెండు మిలియన్ డాలర్లు (సుమారు 17.62 కోట్లు) చెల్లించాల్సి ఉంటుంది. ఈ పథకం కింద నమోదైన వారికి గ్రీన్‌కార్డ్ కూడా లభ్యం కానుంది. "మేం ఈ పథకం ద్వారా వందలాది బిలియన్ డాలర్లు తీసుకుంటున్నాం. ఈ డబ్బుతో పన్నులు తగ్గిస్తాం, అప్పునూ తగ్గించుకుంటాం" అని ట్రంప్ చెప్పారు.

**అమెరికాలో విదేశీ ఉద్యోగుల శకం ముగిసింది**
**- అమెరికా వాణిజ్యశాఖ మంత్రి**
హెచ్-1బీ వీసాల వార్షిక రుసుమును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీగా పెంచడంపై ఆ దేశ వాణిజ్య మంత్రి హొవార్డ్ లుట్నిక్ కీలక వ్యాఖ్యలు చేశారు. కష్టపడి పనిచేసే అమెరికన్ల నుంచి విదేశీ వ్యక్తులు ఉద్యోగాలు లాక్కొనే పద్ధతికి కొత్త వీసా నిబంధనలు ముగింపు పలుకుతాయని వ్యాఖ్యానించారు. తద్వారా అమెరికాకు గణనీయమైన ప్రయోజనం లభిస్తుందని అన్నారు. "కష్టపడి పనిచేసే అమెరికన్ల నుంచి ఉద్యోగాలను లాక్కొంటున్న పద్ధతికి ముగింపు పలుకుతాం. ఆర్థిక వ్యవస్థను ఉపయోగించుకొని ప్రతిఫలంగా ఏమీ అందించకుండా పని చేసే కార్మికులను తగ్గిస్తాం. అది దేశానికి గణనీయంగా ప్రయోజనం చేకూరుస్తుంది" అని తెలిపారు.

**మోయలేని భారం**
హెచ్-1బీ వార్షిక ఫీజు పెంపు భారం మోయలేనంతగా ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికాలో ఒక మధ్యస్థాయి ఇంజినీర్ సంవత్సరానికి 1,20,000 డాలర్లు సంపాదిస్తే.. అందులో లక్ష డాలర్లు వీసా ఫీజు అంటే.. 80 శాతం జీతం అక్కడే పోతుంది. దీనివల్ల అత్యధిక స్థాయిలో వేతనం పొందేవారు మినహా మిగిలినవారు యూఎస్ వలస వెళ్లడం పెనుభారమే అవుతుంది. అమెరికాలో మాస్టర్స్, పీహెచ్‌డీ పూర్తి చేసిన తర్వాత హెచ్-1బీ వీసాలకు మారే కమ్యూనిటీలో కూడా భారతీయులదే ఆధిపత్యం. ఇప్పుడు ఈ పిడుగు లాంటి వార్త వారి కెరీర్ అవకాశాలకు భారీగా గండి కొట్టనుంది.

## ఆత్మనిర్భరతే ఏకైక పరిష్కారం

భావ్‌నగర్

ఇతర దేశాలపై ఆధారపడడమే భారత్ అతిపెద్ద శత్రువు అని ప్రధాని మోదీ అన్నారు. చిప్స్(సెమీకండక్టర్) నుంచి షిప్స్ వరకు స్వదేశీ ఉత్పత్తులను అభివృద్ధి చేసుకుని ఆత్మనిర్భరతను చాటడడమే దీనికి ఏకైక పరిష్కారమని తెలిపారు. శనివారం గుజరాత్‌లో పర్యటించిన ప్రధాని 'సముద్రం ద్వారా సమృద్ధి' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.34,200 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం మోదీ మాట్లాడుతూ.. అన్ని సమస్యలకు ఏకైక పరిష్కారం.. ఆత్మనిర్భరతేనని చెప్పారు. "140 కోట్ల మంది ప్రజల భవితను విదేశీ శక్తులకు వదిలేయం. దేశ అభివృద్ధి సంకల్పం.. విదేశాలపై ఆధారపడి ఉండదు. భవిష్యత్తు తరాలను ఇతరులపై నెట్టేయం" అని ప్రధాని తేల్చి చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పాలించిన పార్టీ.. యువత సామర్థ్యాన్ని తొక్కిపెట్టిందంటూ కాంగ్రెస్ పార్టీపై ప్రధాని విమర్శలు గుప్పించారు. 'లైసెన్స్ రాజ్'తో పరిమితులు విధించి యువతను నిర్వీర్యం చేసిందన్నారు. లైసెన్స్-కోటా కారణంగా దీర్ఘకాలిక చిక్కుముడులు ఏర్పడి, ప్రపంచ మార్కెట్‌లో ఒంటరిగా నిలిచిపోయామన్నారు. గత ప్రభుత్వాల విధానాలు.. దేశ సామర్థ్యాన్ని ఎలా దెబ్బతీశాయో చెప్పడానికి నౌకా రంగమే ప్రధాన ఉదాహరణ అని ప్రధాని మోదీ తెలిపారు. కాంగ్రెస్ హయాంలో స్వదేశీ నౌకా నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసి, విదేశీ నౌకలను అద్దెప్రాతిపదికన వినియోగించుకోవడం వల్ల ఏటా రూ.6 లక్షల కోట్లను విదేశీ కంపెనీలకు చెల్లించాల్సి వస్తోందన్నారు. ఈ నేపథ్యంలోనే సముద్రయాన రంగంలో వరుస సంస్కరణలు తీసుకువచ్చినట్టు ప్రధాని తెలిపారు. పెద్ద పెద్ద నౌకలకు మౌలిక సదుపాయాల హోదా కల్పించడం ద్వారా సముద్రయాన రంగాన్ని మరింత బలోపేతం చేసే చరిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకున్నామని వివరించారు. "తద్వారా నౌకా నిర్మాణ కంపెనీలు బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి సులభంగా రుణాలు పొందే అవకాశం ఉంటుంది" అని ప్రధాని పేర్కొన్నారు. అంతేకాదు, వన్ నేషన్-వన్ డాక్యుమెంట్(ఒక దేశం-ఒక పత్రం), వన్ నేషన్-వన్ పోర్ట్(ఒక దేశం-ఒక నౌకాశ్రయం) విధానాన్ని అమలు చేస్తున్నామని, తద్వారా వ్యాపార, వాణిజ్యాలు అత్యంత సులభతరం అవుతాయని తెలిపారు.

## ఓట్ చోరీపై త్వరలో హైడ్రోజన్ బాంబ్

వయనాడ్

భారత ఎన్నికల కమిషన్‌పై కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ తాజా విమర్శల దాడి చేశారు. కర్ణాటకలో 'ఓట్ చోరీ'కి సంబంధించిన సమాచారాన్ని ఎన్నికల కమిషన్ ఆ రాష్ట్ర సీఐడీకి ఇవ్వలేదని ఆరోపించారు. కేరళలోని వయనాడ్‌లో మీడియాతో రాహుల్ మాట్లాడుతూ, సీఐడీ పదేపదే వివరాలు ఇవ్వాలని కోరినా ఎన్నికల కమిషన్ ముఖం చాటేసినట్టు చెప్పారు. 'ఇంతకంటే పెద్ద నేరారోపణ ఏమి ఉంటుంది? పోలీసులు సమాచారం అడిగారు, వాళ్లు ఇవ్వలేదు. ఇది నా స్టేట్‌మెంట్ కాదు, ఇది నిజం. ఇది ఆధారాలతో సహా చాలా స్పష్టంగా ఉంది' అని రాహుల్ పేర్కొన్నారు.

**హైడ్రోజన్ బాంబ్ బహిర్గతం చేస్తాం**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓట్ చోరీ చేసి గెలిచారనడంలో ఎవరికీ సందేహం లేదని, ఇందుకు సంబంధించిన సాక్ష్యాలతో కూడిన హైడ్రోజన్ బాంబును త్వరలోనే బహిర్గతం చేస్తామని రాహుల్ గాంధీ అన్నారు. తాను ఆధారాలు లేకుండా ఏదీ మాట్లాడనని చెప్పారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసేందుకు ప్రయత్నిస్తున్న వారికి ఎన్నికల కమిషన్ కొమ్ముకాస్తోందని రాహుల్ పదేపదే విమర్శలు గుప్పిస్తున్నారు. గత గురువారంనాడు కూడా మీడియా సమావేశంలో ఆయన కర్ణాటక అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన డాటాను ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ ఓటర్ల ఓట్లను ఒక పద్ధతిప్రకారం తొలగించారని ఆరోపించారు. కాగా, రాహుల్ ఆరోపణలను ఎన్నికల కమిషన్ పూర్తిగా నిరాధారమంటూ తోసిపుచ్చింది

## 60 రోజుల్లో దేశం విడిచి వెళ్లండి

ఇప్పటికే అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్న అమెరికా సిరియన్ వలసదారులకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. సిరియా వలసదారులకు కల్పిస్తున్న తాత్కాలిక రక్షణ హోదాను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. తాత్కాలిక రక్షణ హోదా కింద రక్షణ పొందుతున్న వారంతా 60 రోజుల్లోగా దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. లేదంటే అరెస్టులు చేస్తామని హెచ్చరించింది. కాగా వేల మంది సిరియన్ పౌరులు తాత్కాలిక రక్షణ హోదా కింద అమెరికాలో నివసిస్తున్నారు. 2012 నుంచి దాదాపు 6 వేలకు పైగా సిరియా వలసదారులు ఈ రక్షణ పొందుతున్నట్లు అంచనా. ఈ క్రమంలో వారి బహిష్కరణపై అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అక్కడ నెలకొన్న పరిస్థితులు వారిని తిరిగి స్వదేశానికి వెళ్లకుండా నిరోధించలేవని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ అధికార ప్రతినిధి ట్రిసియా మెక్లాఫ్లిన్ వ్యాఖ్యానించారు. సుమారు రెండు దశాబ్దాలుగా ఉగ్రవాదం, ఉగ్రకార్యకలాపాలకు సిరియా కేంద్రంగా మారిందని, తమ దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా అక్కడి వారిని తమ దేశంలో ఉండేందుకు అనుమతించడం కుదరదని ట్రిసియా పేర్కొన్నారు. 60 రోజుల గడువులోగా స్వచ్ఛందంగా దేశం వీడాలని, లేదంటే సంబంధిత చట్టాల కింద అరెస్టు, డిపోర్టేషన్ చేస్తామని వార్నింగ్ ఇచ్చారు.

## అలాంటి ట్రాప్‌లో పడొద్దు

ఇంటర్నెట్‌డెస్క్

ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆశపెట్టి.. భారతీయ పౌరులను ఇరాన్ తీసుకెళ్లి కిడ్నాప్ చేసిన ఘటనలు ఇటీవల వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా వీటిపై భారత విదేశాంగశాఖ స్పందించింది. అలాంటి ట్రాప్‌లలో పడొద్దని హెచ్చరికలు జారీ చేసింది. 'భారతీయ పౌరులకు ఉద్యోగం ఇప్పిస్తామని, ఇరాన్ వెళ్లమని.. ప్రలోభాలకు గురిచేసిన కేసులు ఇటీవల కొన్ని వెలుగు చూశాయి. ఇరాన్‌కు చేరుకున్నాక వారిని క్రిమినల్ ముఠాలు కిడ్నాప్ చేశాయి. వారిని విడుదల చేయాలంటే డబ్బులు ఇవ్వాలని బాధిత కుటుంబాలను డిమాండ్ చేస్తున్నాయి. ఇలాంటి ఉద్యోగ ఆఫర్ల విషయంలో కచ్చితమైన అప్రమత్తత పాటించాలని భారతీయులను కోరుతున్నాం. పర్యాటక ప్రయోజనాల కోసం మాత్రమే ఇరాన్ ప్రభుత్వం భారతీయులకు వీసా రహిత ప్రవేశాన్ని అనుమతిస్తోందనే విషయాన్ని గమనించాలి. ఉపాధి లేదా ఇతర ప్రయోజనాల కోసం ఇరాన్ వెళ్లాలని సూచించే ఏజెంట్‌లు క్రిమినల్ ముఠాలతో కుమ్మక్కై ఉండవచ్చు. కాబట్టి వారి ట్రాప్‌లో పడకుండా.. అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాం' అని విదేశాంగశాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ హెచ్చరించారు. ఆస్ట్రేలియాలో ఉద్యోగం వస్తుందనే ఆశతో వెళ్లిన కేరళకు చెందిన ఓ వ్యక్తిని ఇరాన్‌లో ఓ ముఠా కిడ్నాప్ చేసిన సంగతి తెలిసిందే. హరియాణాలో ఇమిగ్రేషన్ సేవలు అందిస్తున్నట్లు అమన్ అనే వ్యక్తి కేరళకు చెందిన హిమాన్షు మాథుర్‌కు పరిచయమయ్యాడు. ఆస్ట్రేలియాలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి.. కొంత డబ్బు తీసుకొని ఇరాన్ తీసుకెళ్లాడు. అక్కడ ఓ గ్యాంగ్ వీరిని కిడ్నాప్ చేసింది. అమన్ కూడా ఆ గ్యాంగ్‌లో భాగమేనని పోలీసులు తెలిపారు. ఆ తర్వాత మాథుర్ కుటుంబానికి కిడ్నాపర్‌లు ఫోన్ చేసి రూ.కోటి డిమాండ్ చేయగా.. చివరకు రూ.20 లక్షలు తీసుకొని విడుదల చేశారు. అంతకుముందు కూడా ముగ్గురు భారతీయ యువకులు టెహ్రాన్‌లో ఇలానే కిడ్నాప్‌కు గురయ్యారు. ఉద్యోగం కోసం ఏజెంట్ల సాయంతో దిల్లీ మీదుగా ఆస్ట్రేలియాకు బయలుదేరిన యువకులను ఇరాన్‌లో ఓ ముఠా వారిని కిడ్నాప్ చేసి డబ్బులు డిమాండ్ చేసింది. ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం అక్కడి పోలీసుల సాయంతో బందీలుగా ఉన్న యువకులను విడిపించారు.

## ఉగ్రవాద కుట్ర భగ్నం

శ్రీనగర్

జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద కుట్రను భద్రతా దళాలు భగ్నం చేశాయి. చైనా గ్రెనేడ్లతోపాటు పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. పూంచ్ సెక్టార్‌లోని ఒక చోట ఆయుధాలున్నట్లు నిఘా సమాచారం అందింది. దీంతో భద్రతా దళాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. 20 చైనా హ్యాండ్ గ్రెనేడ్‌లతో సహా పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఉగ్రవాద కార్యకలాపాల కోసం తరలించేందుకు వాటిని అక్కడ దాచినట్లు భద్రతా సిబ్బంది అనుమానం వ్యక్తం చేశారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No : APTEL/2020/13906



# చెత్త రాజకీయాలను ఊడ్చేస్తా

-మొదటిపేజీ తరువాయి

చేశామని తెలిపారు. ఈ లక్ష్య సాధనలో సమర్థంగా పనిచేసిన పారిశుధ్య కార్మికులు, మున్సిపల్ శాఖ ఉద్యోగులు, అధికారులు, ఆ శాఖ మంత్రి నారాయణకు అభినందనలు తెలిపారు. "పిల్లలకు, వృద్ధులకు హాస్టళ్లు పెట్టాం. ఇక నుంచి పశువులకు వసతి ఏర్పాటు చేస్తాం. షెడ్లు వేసి పశువులను వాటిలో ఉంచి గ్రాసం అందిస్తాం. ఈ పథకానికి త్వరలోనే శ్రీకారం చుట్టబోతున్నాం" అని అన్నారు.



**స్వచ్ఛాంధ్ర అవార్డులు**

"సర్క్యులర్ ఎకానమీలో భాగంగా చెత్త నుంచి సంపద సృష్టిస్తాం. చెత్త నుంచి కరెంటు, కంపోస్టు తయారు చేస్తున్నాం. కొంత చెత్తను రీ సైక్లింగ్‌కు పంపిస్తున్నాం. డోర్ టు డోర్ కలెక్షన్ కోసం ఎలక్ట్రికల్ వాహనాలు ప్రవేశపెడుతున్నాం. ఇప్పటికే విశాఖ, గుంటూరులో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు పనిచేస్తున్నాయి. త్వరలో రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో కొత్త ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలి. సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 వరకు స్వచ్ఛతా హీ సేవా ప్రచారం నిర్వహిస్తున్నాం. పారిశుధ్య కార్మికుల కోసం ఆరోగ్య, సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. పట్టణ పారిశుధ్య కార్మికులు ఒక్కొక్కరికి రూ.కోటి బీమా పథకాన్ని ప్రారంభించాం. 16 విభాగాల్లో 52 రాష్ట్రస్థాయి, 1,421 జిల్లాస్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డులు ప్రదానం చేస్తున్నాం. అక్టోబరు 2వ తేదీన సఫాయి మిత్రలు, అగ్రస్థానంలో నిలిచిన మున్సిపాలిటీలు, స్వచ్ఛ వలంటీర్లను ఆయా జిల్లాల కలెక్టర్లు సత్కరించాలి" అని చంద్రబాబు అన్నారు.

**ఆడబిడ్డలకు ఎన్నో కార్యక్రమాలు**

"కూటమిని 94 స్ట్రయిక్ రేట్‌తో గెలిపించారు. అది ప్రజలు చూపించిన చొరవ. అభివృద్ధి చేస్తానని చెప్పాను. ఆదాయాన్ని పెంచుతాను. అదే సమయంలో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాను. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది. ఆడబిడ్డలకు తల్లికి వందనం అమలు చేశాను. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చాం. గత ప్రభుత్వంలో ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు ఇస్తానని మోసం చేసి, ఒక్క పిల్లవాడికే ఇచ్చారు. ఇప్పుడు ఇంటిలో ఏడుగురు పిల్లలు ఉంటే ఆ ఏడుగురికి తల్లికి వందనం వచ్చిందని చెబితే నేను చాలా అనందపడ్డాను. జనాభా తగ్గిపోతూ ఉంది. పిల్లలు భారం అనుకుంటున్నారు. అందుకే రూ.15,000 ఇవ్వడమే కాకుండా ఆ పిల్లల పెంపకంలో ప్రభుత్వం కూడా భాగస్వామిగా ఉంటుంది. రాబోయే రోజుల్లో పిల్లలే ఆస్తి. 65 లక్షల మంది పిల్లలకు 10 వేల కోట్ల రూపాయలు డీబీటీ ద్వారా ఇచ్చిన కార్యక్రమం తల్లికి వందనం. ఆడబిడ్డలకు స్త్రీశక్తి పథకం ద్వారా ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించాం. మహిళలు పనులకు ఉచితంగా వెళ్లే పరిస్థితి కల్పించాను. డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేశాం. ఆడబిడ్డ సంరక్షణ పథకాన్ని అమలు చేశాం. మహిళల కోసం అనేక కార్యక్రమాలు ఇచ్చాం. ఉద్యోగాలు, విద్యలో ఆడబిడ్డలకు 33 శాతం రిజర్వేషన్ తీసుకొచ్చాం. నిన్నటి వరకు 50 శాతానికి పరిమితమైన అభివృద్ధి వంద శాతం సాధించే పరిస్థితి వచ్చిందంటే దానికి ఆడబిడ్డల కృషి ఉంది. మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తున్నాం" అని చంద్రబాబు అన్నారు.

**పేదలకు ఎంతో సంక్షేమం**

"రైతులందరికీ అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి రూ.20 వేలు అందిస్తాం. పైసా అవినీతి లేకుండా 16,347 మందికి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానిది. నైపుణ్యాభివృద్ధి ద్వారా లక్ష మందికి ఉద్యోగాలు ఇచ్చాం. రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. మరో తొమ్మిది లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. నెలకు రెండు రోజులలో.. ఒకటి స్వచ్ఛాంధ్ర కార్యక్రమం, రెండోది పేదల సేవలో పాల్గొంటా. కొంత మంది మాటలు చెబుతుంటారు.. ఏమీ అమలు చేయరు. ఎటువంటి చరిత్ర ఉండదు. చరిత్ర రాయాలన్నా.. చరిత్ర తిరిగి రాయాలన్నా నాకే సాధ్యం' అని అన్నారు.

**త్వరలో సంజీవని ప్రాజెక్టు**

"ప్రజలు మానసిక అనారోగ్యానికి గురవుతున్నారు. యోగా డే ద్వారా 30 రోజులు యోగా శిక్షణ ఇచ్చాం. 3.20 లక్షల మందితో విశాఖలో నిర్వహించిన యోగా రికార్డు సాధించింది. త్వరలోనే సంజీవని ప్రాజెక్టును ప్రారంభిస్తున్నాను. యూనివర్శల్ హెల్త్ తీసుకొస్తాను. దీనిలో ధనిక, పేద తేడా లేకుండా అందరికి రూ 2.50 లక్షల బీమా చేయిస్తాం. పేదవారి అందరికీ ఎన్‌టీఆర్ వైద్య సేవ కింద రూ.25 లక్షల వరకు ఆరోగ్య ఖర్చు ప్రభుత్వం భరిస్తుంది. నాడు హనుమంతుడు సంజీవని ఔషధం తీసుకొచ్చి లక్ష్మణుడుని కాపాడారు. పేదల ఇంటి దగ్గరనే వైద్యం అందించే విధంగా సంజీవనిని అమలు చేయబోతున్నాం. 2047కు ఏపీలో 50 శాతం గ్రీన్ కవర్ ఉండాలన్నదే లక్ష్యం. రానున్న నాలుగే?ళ్లలో 31 నుంచి 37 శాతానికి గ్రీన్ కవర్ పెంచాలి. స్వచ్ఛమైన గాలి కోసం చెట్లు పెంచే బాధ్యత మనందరిది" అని చంద్రబాబు అన్నారు.

**మాచర్లకు చంద్రబాబు వరాలు**

"చాలా కాలం తర్వాత మాచర్లకు స్వాతంత్ర్యం వచ్చింది. ఎన్నికల ముందు వరకు మాచర్లలో ప్రజాస్వామ్యం లేదు. గతంలో ఇక్కడ చాలా అరాచకాలు జరిగాయి. రాయలసీమలో ముఠాలు లేకుండా చేశాను. పల్నాడులో ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండండి.. రౌడీయిజం చేస్తే ఊరుకునేది లేదు. చరిత్రలో నియంతలకు పట్టిన గతే ఇక్కడి నేతలకు పట్టింది. ఇకనైనా ఆ నేతలు పద్ధతులు మార్చుకోకపోతే వారిని ప్రజాస్వామ్యం క్షమించదు. మాచర్లను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం. పల్నాడు జీవనాడి వరికపూడిశెల.. 60 ఏళ్ల చిరకాల కోరికను సఫలీకృతం చేసే బాధ్యత తీసుకుంటాను. 1.25 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. ఇక్కడకు మిరప బోర్డును తీసుకొచ్చే ప్రయత్నం చేస్తా. వంద పడకల ఆస్పత్రిని మంజూరు చేస్తా. పల్నాటి ఉత్సవాలను ప్రభుత్వ పరంగా నిర్వహిస్తాం" అని చంద్రబాబు ప్రకటించారు. అంతకుముందు వైద్య శిబిరాన్ని సందర్శించారు. డ్వాక్రా మహిళా సంఘాలకు రూ.52 కోట్ల విలువైన చెక్కును అందించారు.

**రెండు బంగారు కుటుంబాల దత్తత**

చంద్రబాబు సమక్షంలో రెండు బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకున్నారు. మాచర్ల 11 వార్డుకు చెందిన బత్తుల నీలావతిని బంగారు కుటుంబంగా ఎంపిక చేశారు. పీ4 కింద దత్తత తీసుకోవడానికి కేసీపీ సంస్థ మార్గదర్శిగా నిలిచింది. మాచర్లకు చెందిన షేక్ నజీరున్‌ను మరో బంగారు కుటుంబంగా ఎంపిక చేశారు. దుర్గికి చెందిన విత్తన కంపెనీ యజమాని యాగంటి వెంకటేశ్వర్లు మార్గదర్శిగా నిలిచారు. ఆ కుటుంబాలకు పింఛన్లు మంజూరు చేయాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. వారి పిల్లలను చదివించాలని మార్గదర్శులకు సూచించారు.

# మూడు విభాగాల్లో రాష్ట్రానికి స్కోచ్ అవార్డులు

న్యూఢిల్లీ/అమరావతి/విజయవాడ

మెరుగైన పనితీరు కనబరిచినందుకు మూడు విభాగాల్లో రాష్ట్రానికి ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డులు లభించాయి. పోటీ పరీక్షల్లో బీసీ నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందజేసినందుకు సోషల్ జస్టిస్ సెక్యూరిటీ విభాగంలో ఏపీ బీసీ సంక్షేమ శాఖకు బంగారు స్కోచ్ అవార్డు వరించింది. శనివారం ఢిల్లీలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత పాల్గొన్నారు. స్కోచ్ గ్రూప్ చైర్మన్ సమీర్ కొచ్చర్, ప్రొఫెసర్ మహేందర్ దేవ్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు బీసీలను రాజ్యాధికారంలో భాగస్వాములను చేశారని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా 1,674 మందికి, ఆన్‌లైన్ ద్వారా మరో 4,774 మందికి ఉచిత శిక్షణ అందజేశామని వెల్లడించారు. వీరిలో 246 మంది మెగా డీఎస్సీలో టీచర్లుగా ఎంపికయ్యారన్నారు. రాబోయే కాలంలో బీసీ యువతకు అన్ని పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందివ్వనున్నామని ప్రకటించారు. అమరావతిలో ఐదెకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ నిర్మించనున్నామని, విశాఖ, రాజమండ్రి, తిరుపతి, అనంతపురంలో మెగా బీసీ స్టడీ సర్కిళ్లను నిర్మించే ఆలోచన ఉందని సవిత తెలిపారు. కాగా డిజిటల్ టికెట్ల జారీ ప్రక్రియను విజయవంతంగా అమలుపరచడం ద్వారా ఆర్టీసీ 'స్కోచ్' అవార్డును గెలుచుకుంది. సంస్థ వైస్‌చైర్మన్, ఎండీ ద్వారకా తిరుమలరావు తరపున సంస్థ చీఫ్ ఇంజనీర్ (ఐటీ) వై.శ్రీనివాసరావు అవార్డు అందుకున్నారు. సంస్థకు అవార్డు రావడం పట్ల ఎండీ ద్వారకా తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అడ్మిన్) జి.వి.రవి వర్మ అభినందనలు తెలియజేశారు. ఇక పేదరిక నిర్మూలనలో విశిష్ట సేవలకు ఆంధ్రప్రదేశ్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మాకు స్కోచ్ ప్లాటినం అవార్డు ప్రదానం చేసింది. మిషన్ డైరక్టర్ ఎన్.తేజ్‌భరత్ ఈ అవార్డును స్వీకరించారు. మెప్మా సంస్థ పట్టణ పేదరిక నిర్మూలనకు చేపడుతున్న వినూత్న పథకాలకు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. మెప్మా కృషికి గుర్తింపుగా 9 అవార్డులను స్కోచ్ సంస్థ ప్రదానం చేసింది.

**రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖకు ఉత్తమ అవార్డు**

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని సెంట్రల్ సిల్క్ బోర్డు 'మేరా రేషమ్- మేరా అభిమాన్' పేరుతో చేపట్టిన కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించినందుకు రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖకు ఉత్తమ అవార్డు లభించింది. అవార్డును శనివారం బెంగుళూరులో కేంద్ర జౌళి శాఖ సంయుక్త కార్యదర్శి పద్మినీ సింగ్లా, సభ్య కార్యదర్శి శివకుమార్, కేంద్ర పట్టు మండలి సభ్యుడు.. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ నుంచి రాష్ట్ర ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖల డైరెక్టర్ శ్రీనివాసులు అందుకున్నారు. 'మేరా రేషమ్- మేరా అభిమాన్' కార్యక్రమం ద్వారా ఏపీలో పట్టు పురుగుల ఉత్పత్తిని పెంచడానికి, కొత్త రైతులతో మల్బరీ సాగుకు అవకాశం ఏర్పడిందని శ్రీనివాసులు తెలిపారు. రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ ఈ ఏడాది రెండోసారి ఉత్తమ అవార్డు పొందింది.

# బ్లాక్ ను వైట్ గా మనీ లిక్కర్ కేసులో విస్తుపోయే నిజాలు

విజయవాడ

ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. స్కామ్‌లో బ్లాక్ మనీని వైట్‌గా మార్చడం, విదేశాలకు తరలించారనే ఆరోపణలు ఉన్నాయి. అక్కడి నుంచి వివిధ సూట్‌కేసు కంపనీల్లో పెట్టుబడులు పెట్టారనే అనుమానాలు ఉన్నాయి. వాటిని నిగ్గుతేల్చే పనిలో పడింది ఈడీ. అందుకే ఈ ఉదయం నుంచి దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. ఈ స్కామ్‌లో ప్రమేయం ఉందని ఆరోపణలు ఎదుర్కొంటున్న మనీలాండరింగ్ మధ్యవర్తులపై ఫోకస్ పెట్టింది. అందుకే గురువారం ఉదయం నుంచి హైదరాబాద్, ఢిల్లీ, తమిళనాడు, కర్ణాటకతో సహా దేశవ్యాప్తంగా ఉన్న అనుమానితుల ఇళ్లు ఆఫీసులపై సోదాలు నిర్వహించింది. ఇరవైకి పైగా ప్రాంతాల్లో ఏక కాలంలో ఈ సోదాలు కొనసాగుతున్నాయి. ఒక్క హైదరాబాద్‌లోనే దాదాపు 8 ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టింది. ముందు ఈ స్కామ్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఆ సిట్ చేసిన దర్యాప్తు, నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ జోక్యం చేసుకుంది. ఇందులో మనీలాండరింగ్ ఆరోపణలు ఉండి, భారీగా నిధులు దారి మళ్లించారనే అనుమానాలు వ్యక్తం చేయడంలో కేస్‌ను టేకప్ చేసింది. బినామీ సంస్థలు, షెల్ కంపెనీలు హవాలా ప్రక్రియ ద్వారా దాదాపు ?3,500 కోట్లు మళ్లించారనే ఆరోపణలు ఉన్నాయి. అందుకే ఇందులో కీలక పాత్ర ఉన్న వారిపై ఈడీ దృష్టి పెట్టింది. వారే లక్ష్యంగా సోదాలు చేస్తోంది. ఈ స్కామ్‌తో సంబంధం ఉన్న డిస్టిలరీల నుంచి కూడా ఇప్పటికే ఇఆ వాంగ్మూలాలు తీసుకుంది. జైలులో ఉన్న ప్రధాన నిందితుడు రాజ్ కాసిరెడ్డి వాంగ్మూలం కూడా రికార్డు చేసింది. వాటి ఆధారంగానే ప్రస్తుతం ఈ సోదాలు జరుగుతున్నట్టు సమాచారం. 2019-2024 మధ్య ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి సరఫరా ఆర్డర్‌లను పొందడానికి 16 మద్యం కంపెనీలు 1,677 కోట్ల రూపాయల లంచం ఇచ్చాయని ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ కేసు నమోదు చేసింది. దీనికి బదులుగా ఆయా కంపెనీలు 10,835 కోట్ల విలువైన కాంట్రాక్టులు పొందినట్లు పేర్కొంది. జగన్ ప్రభుత్వ హయాంలో ంఖూఃఅఛ 23 వేల కోట్ల రూపాయల విలువైన సరఫరా ఆర్డర్‌లను జారీ చేసిందని, వాటిలో 90% కంటే ఎక్కువ 111 రిజిస్టర్డ్ మద్యం కంపెనీలలో కేవలం 40 కంపెనీలకు మాత్రమే వెళ్ళాయని ూఎ తెలిపింది.3,500 కోట్లకుపైగా లంచాలు బినామీ సంస్థలు, షెల్ కంపెనీలు, హవాలా ఆపరేటర్ల ద్వారా మళ్లించినట్టు అనుమానిస్తోంది. సిట్ దర్యాప్తులో వెలుగు చూసిన అంశాల ఆధారంగానే ఇఆ మనీలాండరింగ్ నిరోధక చట్టాన్ని ప్రయోగించింది. నిందితులకు, ఆయా సంస్థలు సమన్లు ??జారీ చేసింది. ఇప్పుడు సోదాలు చేస్తోంది.

## పరకామణిలో చోరీపై రాజీనా

-మొదటిపేజీ తరువాయి

పోలీస్ స్టేషన్ రికార్డులు, లోక్ అదాలత్ ప్రొసీడింగ్స్, టీటీడీ బోర్డు తీర్మానాలు, ఈ కేసుతో సంబంధం ఉన్న ప్రొసీడింగ్స్‌ను తక్షణం స్వాధీనం చేసుకోవాలని సీఐడీ ఐజీని ఆదేశించింది. తదుపరి విచారణ రోజు వాటిని సీల్డ్ కవర్‌లో తమ ముందు ఉంచాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను అక్టోబరు 13కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చారు. ఉత్తర్వుల ప్రతి శనివారం అందుబాటులోకి వచ్చింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీ పరకామణిలో జరిగిన కుంభకోణంపై సీఐడీ దర్యాప్తు జరిపించాలని సమర్పించిన వినతిని ఈవో పరిగణనలోకి తీసుకోకపోవడాన్ని చట్టవిరుద్ధమైన చర్యగా ప్రకటించాలని కోరుతూ జర్నలిస్ట్ ఎం.శ్రీనివాసులు పిటిషన్ దాఖలు చేశారు. సీఐడీ దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ అనుబంధ పిటిషన్ వేశారు. ఈ వ్యాజ్యం శుక్రవారం విచారణకు రాగా పిటిషనర్ తరఫున న్యాయవాది కుర్రా శ్రీనివాసులు, టీటీడీ తరఫున న్యాయవాది సి. శ్రీనివాసబాబా వాదనలు వినిపించారు. ఈ వ్యవహారంపై టీటీడీ ఈవో సమర్పించిన రాతపూర్వక వివరాలు సంతృప్తికరంగా లేవని, పూర్తి వివరాలతో కౌంటర్ వేయడానికి సమయం ఇవ్వాలని అభ్యర్థించారు. ఇరువైపుల వాదనలు పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి... ఈ వ్యవహారంలో రెండు వారాల్లో పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని టీటీడీని ఆదేశించారు. రవికుమార్‌పై తీసుకున్న క్రమశిక్షణ చర్యల గురించి అఫిడవిట్‌లో ప్రస్తావించాలని స్పష్టం చేశారు. వ్యాజ్యంలో వ్యక్తిగత ప్రతివాదులుగా ఉన్న టీటీడీ అప్పటి అసిస్టెంట్ విజిలెన్స్ సెక్యూరిటీ అధికారి సతీశ్‌కుమార్, నిందితుడు రవికుమార్‌కు నోటీసులు జారీ చేశారు.

## ఐఏఎస్‌లకు పోస్టింగ్‌లు, బదిలీలు

అమరావతి

రాష్ట్రంలో పలువురు ఐఏఎస్‌లకు పోస్టింగ్‌లు ఇస్తూ మరి కొంతమంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న ఎస్.నాగలక్ష్మిని ఏపీ జెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించారు. ప్రస్తుతం ఏపీ జెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న కె.వి.ఎన్.చక్రధర్ బాబును బదిలీ చేశారు. చామకూరి శ్రీధర్‌ను ఎక్సైజ్, ప్రొహిబిషన్ డైరెక్టర్‌గా, బి.ఆర్.అంబేడ్కుర్‌ను స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజీగా నియమించారు. ప్రస్తుతం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీగా పూర్తి అదనపు బాధ్యతలు చూస్తున్న వీరపాండియన్‌ను ఆ బాధ్యతల నుంచి తప్పించారు.

## రెండేళ్లలో రామాయపట్నం ఓడరేవు పూర్తి

**ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు**



బిట్రగుంట

తీరప్రాంతంలో 50 కి.మీ.లకు ఒక పోర్టు, గంట వ్యవధిలో చేరుకునేలా విమానాశ్రయాలు నిర్మించాలనే సంకల్పంతో సీఎం చంద్రబాబు ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు తెలిపారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలంలోని రామాయపట్నం ఓడరేవు, బోగోలు మండలంలోని జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, దగదర్తి మండలంలోని విమానాశ్రయ నిర్మాణ ప్రాంతాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కృష్ణబాబు మాట్లాడుతూ.. రామాయపట్నం ఓడరేవు 2027 నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఓడరేవు విస్తరణకు మరో 2,400 ఎకరాలు అవసరమని గుర్తించినట్లు వివరించారు. దగదర్తి విమానాశ్రయం మూడేళ్లలో అందుబాటులోకి వస్తుందన్నారు. దీని ఏర్పాటులో భూ సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని చెప్పారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్వహణపై కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి, మత్స్యకార సంఘాలతో ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. ఆయన వెంట కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, రాష్ట్ర మారిటైమ్ బోర్డు సీఈ ప్రవీణ్ ఆదిత్య, ఇతర అధికారులు ఉన్నారు.

## జగన్ చుట్టూ చక్రబంధం

విజయవాడ

వైసీపీ చీఫ్ వైఎస్ జగన్ చుట్టూ చక్రబంధం బిగుసుకుంటుందా? అంటే అవుననే అంటున్నారు. అనేక విషయాలు జగన్ కు రానున్న కాలంలో కష్టాలు తప్పేట్లు లేదని సంకేతాలు కనిపిస్తున్నాయి. జగన్ పై కేంద్ర ప్రభుత్వం వైఖరి మారినట్లు కనపడుతుందంటున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి కొంత కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు వేగంగా అడుగులు వేయడం చూస్తుంటే జగన్ కు కష్టాలు చుట్టుముడుతున్నట్లే కనిపిస్తుంది. ఎందుకంటే గత వారం రోజుల నుంచి జరుగుతున్న ఘటనలు ఇందుకు కారణమని వైసీపీలోని చాలా మంది నేతలు భావిస్తున్నారు. జగన్ చుట్టూ చక్రబంధం వేస్తున్నట్లే కనిపిస్తుంని పార్టీకి చెందిన సీనియర్ నేత ఒకరు చేసిన వ్యాఖ్యలను బట్టి అర్థమవుతుంది. చంద్రబాబు నాయుడు పక్కా పొలిటికల్ లీడర్. తాను జగన్ పై ఏదో కేసులు పెట్టి జైలుకు పంపితే అది సానుభూతిగా మారి జగన్ కు వరంగా మారుతుంది. రాజకీయంగా నష్టం జరిగేది టీడీపీకే. అందుకే ఈసారి ఆ బాధ్యతను కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలపైన పెట్టినట్లు కనిపిస్తుంది. దానివల్ల సానుభూతి గ్రాఫ్ చాలా వరకూ తగ్గించే వీలుందన్నది చంద్రబాబు అంచనా. గతంలో తనను 52 రోజుల పాటు జైలులో వేయడంతోనే ఈసారి టీడీపీకి అంత గా ప్రజలు పట్టం కట్టారు. అదే పద్ధతిలో తాను వెళితే.. అదే సానుభూతి జగన్ కు చేరుతుందని అంచనా వేసిన పెద్దాయన ఇప్పటి వరకూ ఎలాంటి కేసుల విషయంలో దూకుడు ప్రదర్శించలేదు. తన పార్టీ నేతలు, కార్యకర్తలు ఈవిషయంలో అసంతృప్తిగా ఉన్నప్పటికీ చంద్రబాబు దూరాలోచనతో దానిని పట్టించుకోనట్లు వదిలేస్తున్నారు. ఇక తాజాగా వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో తిరిగి దర్యాప్తు చేయడానికి తాము సిద్ధమని సీబీఐ సుప్రీంకోర్టుకు చెప్పడాన్ని కూడా కొందరు ఉదహరిస్తున్నారు. 2019లో వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగితే అందులో ఎవరి ప్రమేయం ఉందన్నది ఇంత వరకూ తేలలేదు. సీబీఐ ఒక దశలో తాము దర్యాప్తు పూర్తి చేశామని చెప్పేసింది. కానీ చివరకు సీబీఐ తాము విచారణ చేపట్టడానికి సిద్ధమని చెప్పడం బట్టి చూస్తుంటే జగన్ కు కొన్ని చిక్కులు తప్పేలా లేవని అంటున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారుల సోదాలు నిర్వహించడాన్ని బట్టి చూస్తే కేంద్ర దర్యాప్తు సంస్థలే జగన్ చుట్టు ఉచ్చు బిగుస్తున్నట్లు తెలిసింది. ఇన్నాళ్లూ హస్తినతో మంచి సంబంధ బాంధవ్యాలు మెయిన్ టెయిన్ చేసిన జగన్ కు ఈసారి మాత్రం ఆసరా దొరికే అవకాశం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. మరి ఈ చక్రబంధం నుంచి జగన్ ఎలా తప్పించుకుంటారో చూడాలి.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# "సముద్రతీర పరిశుభ్రత"సమిష్టి బాధ్యత






## తోటపల్లి గూడూరు మత్స్యకార సంక్షేమ సంఘం అధ్యక్షులు కంజి సుధాకర్ కాటేపల్లి తీరం వద్ద స్వచ్ఛ సాగర్, సురక్షిత సాగర్

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం సెప్టెంబర్ 20

సముద్రతీర పరిశుభ్రత సమిష్టి బాధ్యత అని తోటపల్లి గూడూరు మత్స్యకార సంక్షేమ సంఘ అధ్యక్షులుకంది సుధాకర్ పేర్కొన్నారు.మండలంలోని మండపం పంచాయితీ కాటేపల్లి తీర ప్రాంతం వద్ద శనివారం స్వచ్ఛ సాగర్ సురక్షిత సాగర్ కార్యక్రమం మత్స్యకార సంక్షేమ సంఘం భారతీయ జనతా పార్టీ మత్స్య శాఖల సంయుక్త సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎం ఎస్ ఎస్ అధ్యక్షులు కంజి సుధాకర్ మాట్లాడుతూ తమ నేతృత్వంలో మండలంలో తీరప్రాంత పరిశుభ్రత నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో అందరి సహకారం పట్ల కృతజ్ఞతలు తెలిపారు మండల బిజెపి అధ్యక్షులు అనిల్ కిసాన్ మోర్చా తిరకాల మోహన్ తమ తమ సందేశాలలో తీరప్రాంత పరిశుభ్రత అవసరాన్ని గుర్తు చేశారు. తీర ప్రాంతంలోని ప్లాస్టిక్ ఇతర చెత్త వ్యర్థ పదార్థాలను తొలగించారు. ఈ కార్యక్రమాలలో ముత్తుకూరు ఎఫ్ డి ఓస్టిఫెన్ ఫిషరీ సిబ్బంది కే సౌజన్య కె విజయలక్ష్మి పి విజయలక్ష్మి పి జై శ్రీ వి రంజిత్ ఎన్ సంధ్య సిహెచ్ సురేష్ తో పాటు బిజెపి నేతలు దాసరి హేమంత్ గౌడ్ పామంజి శ్రీనివాస్ ఊటుకూరు అంజయ్య పామంజిఏడుకొండలు మహిళా మోర్చా నేత పద్మమ్మ ఎం ఎస్ ఎస్ ఫుల్ టైం నేత కే వాసుఆయా విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు

# ప్రపంచ అంతరిక్ష వారోత్సవ వేడుకలు అక్టోబర్ 4 నుండి 10 వరకు.



నెల్లూరు స్వర్ణ సాగరం సెప్టెంబర్ 20

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి, విజయవాడ సూచన మేరకు సుగుణ సైన్స్ అకాడమీ గుంటూరు, విద్యార్థి అకాడమీ నెల్లూరు, APPUSMA నెల్లూరు సంయుక్త ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన, క్విజ్ వంటి వివిధ రకాల పోటీలు నిర్వహించబడనున్నాయి.ఈ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను మండల విద్యాశాఖాధికారి (MEO-1) బుచ్చిరెడ్డి పాలెం దిలీప్ కుమార్ మరియు మండల విద్యాశాఖాధికారి (MEO-2) బుచ్చిరెడ్డి పాలెం వెంకటరత్నం సంయుక్తంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా బుచ్చిరెడ్డి పాలెం శ్రీ గోపాలకృష్ణయ్య ఉన్నత పాఠశాలలో కారెస్పాండెంట్ ఎం. శ్రీధర్ , విద్యార్థి అకాడమీ డైరెక్టర్ మాలెపాటి వెంకటరత్నం గారు మరియు ఇతర పాఠశాలలకరస్పాండెంట్లు కలిసి పోస్టర్ ఆవిష్కరణ చేశారు.మొదట పాఠశాల స్థాయిలో, అనంతరం జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించబడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు గమనించగలరు 9490048388, 9491172027, 7729034772

# "సేవాపక్షోత్సవాలలోమొక్కలు నాటి మెడికల్ క్యాంపు నిర్వహించిన బిజెపి నేతలు"





ఇందుకూరుపేట స్వర్ణసాగరం సెప్టెంబర్ 20

సేవా పక్షోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని కొత్తూరు గ్రామంలో బిజెపి అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మొక్కలు నాటడం తో పాటుప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని జయభారత్‌హాస్పిటల్ సౌజన్యంతో . మెడికల్ క్యాంపు నిర్వహించారు. గంగ పట్నానికి చెందిన కొందరు బిజెపి పార్టీలోచేరడం జరిగింది.ఈ కార్యక్రమాలలోజిల్లా బిజెపి అధ్యక్షులు వంశీధర్ రెడ్డి మండల సీనియర్ నాయకులు దువ్వూరు శ్రీనివాసులు జిల్లా పక్వాడ్ రావూర్ అశోక్ జిల్లా కార్యదర్శి నాగమణి మండల పక్వాడ్ లు శివప్రసాద్ శ్రీనివాసులు వెంకట్రావు శరత్, రమేష్ రెడ్డి సునీల్ అహమ్మద్ సిహెచ్ గాంధీ తదితరులు పాల్గొన్నారు

# కోడూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందు స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం సెప్టెంబర్20

కోడూరు ప్రాథమికఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్.జి. హేన,ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్. విజయలక్ష్మి, అధ్యక్షతన మహిళల సంపూర్ణ ఆరోగ్యము కోసం ప్రత్యేక వైద్య శిబిరం మరియు అంగన్వాడి పౌష్టికాహారం కొరకు స్టాళ్లను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ శిబిరం నందు గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లలు పాల్గొనడం జరిగినది. వీరికి పౌష్టికాహార,క్యాన్సర్ పరీక్షలు, మాతా సంరక్షణ సేవలు,వ్యాక్సినేషన్ శిశు సంరక్షణ సేవలు, వ్యాధినిరోధక టీకాల కార్యక్రమము,ఆరోగ్య గుర్తింపు కార్డు జారీ, ఉచిత మందులు పంపిణీ, కంటి పరీక్షలు చికిత్స,దంత పరీక్షలు




చికిత్స,చెవి ముక్కు గొంతు వ్యాధుల పరీక్షలు మధుమేహము రక్తపోటు పరీక్షలు మరియు చికిత్స,మానసిక వ్యాధుల పరీక్షా చికిత్స, మరియు కుటుంబ నియంత్రణ ప్రోగ్రాం పై సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ ఏవి . . రమేష్, హెల్త్ అడ్యుకేటర్ . ఓమర్ అహమద్, సూపర్వేసిర్ . సతీష్ కుమార్, ఇందిరమ్మ, రాజ్యలక్ష్మి, ఎంఎల్ హెచ్ పి ఎస్, ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# కాణిపాక ఆలయ సిబ్బందికి బ్రహ్మోత్సవ కానుక అందజేసిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్





కాణిపాకం సెప్టెంబర్ 20 స్వర్ణ సాగరం

కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిసిన సందర్భంగా కాణిపాకం ఆలయ సిబ్బందికి బ్రహ్మోత్సవ కానుకను పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ అందజేశారు. శనివారం మధ్యాహ్నం కాణిపాకం అతిథిగృహంలో ఆలయ సిబ్బందితో ఎమ్మెల్యే మురళీమోహన్ సమావేశమై బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులకు విశేష సేవలు అందించిన సిబ్బందిని అభినందించారు. అనంతరం ఆలయ సాంప్రదాయం ప్రకారం ప్రతి ఏడాదిలాగే 550 కాణిపాకం దేవస్థానం సిబ్బందికి ప్రత్యేక కానుకగా బియ్యం బస్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ భక్తుల సేవలో ఎల్లప్పుడూ ముందుంటున్న ఆలయ సిబ్బంది కృషిని ఆయన ప్రశంసించారు. వార్షిక బ్రహ్మోత్సవాల విజయవంతమైన నిర్వహణలో వారి పాత్ర ఎంతో ముఖ్యమైనదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పెంచల కిషోర్, కాణిపాకం దేవస్థానం ఛైర్మన్ మణినాయుడు, తవణంపల్లె మండల అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాస్కర్ నాయుడు, పూతలపట్టు నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ కో–ఆర్డినేటర్ గిరిధర్ బాబు, బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చిట్టెమ్మ, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, ఆలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

## ఎంపీడీవో ఎం నారాయణ రెడ్డి



స్వర్ణ సాగరం ఓజిలి సెప్టెంబర్ 20:

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని ఎంపీడీవో ఎం నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని ఆర్మేనిపాడు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా సచివాలయం ఆవరణంలో శనివారం ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లోని ప్రజలు మహిళలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త కుండీలను వినియోగించాలని చెప్పారు. తడి చెత్త, పొడి చెత్తలను వేరుచేసి పారిశుధ్య కార్మికులకు అందించాలని తెలియజేశారు. ప్రజల అందించిన చెత్తను పారిశుధ్య కార్మికులు చెత్త సంపద కేంద్రాల నుంచి ఎరువులు తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ పరిసరాలలో రోడ్ల వెంబడి మొక్కలను ఉపాధి హామీ పథకం కింద నాటే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి రేణుక, పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి, బిజెపి మండల అధ్యక్షుడు బిల్లు పవన్ కుమార్ యాదవ్, మాజీ మండల అధ్యక్షుడు వరప్రసాద్, మాజీ సర్పంచ్ కొండూరు ఈశ్వర్ రాజు, టిడిపి నాయకులు కార్తీక్ రాజు, మాజీ కోఆప్షన్ సభ్యుడు అబ్మతుల్లా, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దివంగత వైఎస్సార్సీపీ నేత రఘురామరాజు కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



స్వర్ణ సాగరం ఓజిలి సెప్టెంబర్ 20:

మండలంలోని ఆర్మేనిపాడు గ్రామానికి చెందిన దివంగత ఎంపిటీసీ సభ్యులు గుంట మడుగు రఘురామరాజు కుటుంబ సభ్యులను సుళ్ళూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పరామర్శించారు. ముందుగా దివంగత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపిటీసీ సభ్యుడు రఘురామరాజు చిత్రపటం కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. రఘురామరాజు కుమారుడు నరేంద్ర రాజు, వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి సానుభూతి తెలిపారు. రఘురామరాజు ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో రఘురామరాజు లేని లోటు కనబడుతుందన్నారు. ఈయన వెంట మండల కన్వీనర్ పాదర్తి హరనాథ్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ దేశిరెడ్డి మధుసూదన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కొండూరు వెంకట సుబ్బరాజు, నాయకులు కొండూరు దామోదర్ రాజు, అరవ భూమి రాజారెడ్డి, పిండు కూరు మధుసూదన్ రెడ్డి, పరంగి ప్రసాద్, రామచంద్ర రాజు, అబ్మతుల్లా ఉన్నారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థానమునకు మైకు సెట్టు వితరణ




కోట స్వర్ణసాగరం సెప్టెంబర్ 20

వాకాడు మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మారంసెట్టి శారద కుటుంబ సభ్యులు మారంసెట్టి సాయి కళ్యాణ చక్రవర్తి,సురేఖ, జ్ఞాపిక,చార్వి లు 13 వేల రూపాయల విలువ చేసే మైకు సెట్టును సంస్థ ప్రతినిధులు హేమంత్ శర్మ,విక్రమ్ వర్ధన్ చేతుల మీదుగా ఆలయ నిర్వాహకులు సులభాదేవి, అమలాంబా సమేత పరిపూర్ణానంద స్వామి,శకుంతల కు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు మాట్లాడుతూ దాతల దాతృత్వం తో ఇటువంటి కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందన్నారు.దాతలకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.శ్రీ వీరబ్రహ్మేంద్ర భజన సమాజం వారు భజనలు చేశారు. విచ్చేసిన భక్తులకు ప్రసాదవితరణ చేశారు.ఈ కార్యక్రమంలో దీవి సమర్ధ్,గురువులు వెంకట సుబ్బయ్య,సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ కూరేసి వెంకటయ్య జ్ఞాపకార్థం వంజివాక ఉన్నత పాఠశాలకు బీరువా బహుకరణ



కోట స్వర్ణసాగరం సెప్టెంబర్ 20

కోట మండలం వంజివాక ఉన్నత పాఠశాలకు తిమ్మనాయుడుపాలెం గ్రామానికి చెందిన స్వర్గీయ కూరేసి వెంకటయ్య రిటైర్డ్ పీఈటి టీచర్ జ్ఞాపకార్థం వారి కుమారుడు కిరణ్ కుమార్,కుమార్తెలు కల్పన,కవితలు పాఠశాలకు బీరువాను బహుమతిగా అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నాగయ్య మాట్లాడుతూ స్వర్గీయ కూరేసి వెంకటయ్య ఇదే పాఠశాలలో పి ఈ టి ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ పదవి విరమణ పొందారని,ఆయన జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పాఠశాల సౌకర్యార్థం బీరువాను బహుకరించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగయ్య ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## 22 నుంచి శ్రీ చాముండేశ్వరి అమ్మవారి దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం సెప్టెంబర్ 20

మండలంలోని వరిగొండ గ్రామంలో శ్రీ చాముండేశ్వరి అమ్మవారి దేవి శరన్నవరాత్రుల మహోత్సవాలు ఈనెల 22 నుంచి అక్టోబర్ 2వరకు వైభవంగా ఆలయ చైర్మన్ కోడూరు రాజేశ్వరి ధర్మకర్తల మండలి సభ్యులు దాతలు మరియు సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహాయ సహకారాలతో వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ ఆలయ ఆధునీకరణ తో పాటు భక్తులకు అవసరమైన వసతులు కల్పించే క్రమంలో చైర్మన్ శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు.సోమవారం నుంచి వరుసగా ఉభయకర్తలుచింతం రెడ్డి దశరథరామిరెడ్డి ముత్యాల సురేష్బత్తల వేణుగోపాల్ రెడ్డికర్పూరపు భాస్కర్ రెడ్డి ఈదూరురామ్మోహన్ రెడ్డి అన్నం వెంకట్ రమణయ్య వేమూరి రామమూర్తి, శ్రీ కూర్మయ్య పీఠం కొండల రాయుడు స్వామి అన్నం రామచంద్రయ్యాపి అశోక్ రెడ్డి, దొడ్ల రామలింగారెడ్డి డాక్టర్ ఎస్ వెంకట కృష్ణారెడ్డి కే రవీంద్ర రెడ్డి . కీర్తిశేషులు సోమిరెడ్డి రాధాకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు కామిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిచలో సుబ్బారెడ్డిదివంగత సుచరిత జ్ఞాపకార్థం ఆమె భర్త సోమన శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు

## సిటీ డిఎస్పి బి వి శ్రీనివాసులుకి అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు బి భరణి బాస్ ఘన సన్మానం



వరదయ్య పాలెం స్వర్ణ సాగరం సెప్టెంబర్ 20

శ్రీ సిటీ హైటెక్ పోలీస్ స్టేషన్ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన బివి శ్రీనివాసులు కి అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు బి భరణి బాస్ ఘన సన్మానం చేశారు. శ్రీ సిటీ సీఐ గా ఉన్న ఆయన ఉద్యోగున్నతుల్లో శ్రీ సిటీ డీఎస్పీగా ప్రమోషన్ పొందారు, అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు బి భరణి బాస్ శనివారం శ్రీ సిటీ డిఎస్పి కార్యాలయానికి చేరుకొని డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన బి వి శ్రీనివాసులు ని సాలువ కప్పి గజ మాలతో ఘన సన్మానం చేసి అభినందనలు తెలిపారుశ్రీ సిటీ పరిధిలో శాంతి భద్రతలను కాపాడడానికి వివాదాలు ఘర్షణలకు తావు లేకుండా నేరాలు అక్రమణ అదుపులకు ప్రజలు నాయకులు సమన్వయతో పరస్పర సహకారం అందించాలని శ్రీ సిటీ డిఎస్పి శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ తెలుగు యువత ఉప అధ్యక్షులు పరసా రాజా, అడ్వకెట్ మల్లికార్జున, జూనియర్ అసిస్టెంట్ సుధీర్, సత్యవేడు మాజీ ఎంపీటీసీ జె వి అరుల్ నాథన్, ఎమ్మార్పీఎస్ సత్యవేడు నియోజకవర్గం ఇంచార్జి ఐతం సుధాకర్, విలేకరి అక్కరపాక చంద్రశేఖర్ అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ సత్యవేడు యూత్ ప్రెసిడెంట్ అజిత్, అన్బు, తదితరులు పాల్గొన్నారు

## గొప్ప సాంప్రదాయ పండుగ బతుకమ్మ

### ఎమ్మెల్యే బత్తులలక్ష్మారెడ్డి

మిర్యాలగూడ,స్వర్ణసాగరం, సెప్టెంబర్20:




మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు నందు గలశ్రీ సాయి టెక్నో స్కూల్,చైతన్య సెంటజన్స్ హై స్కూల్ ,శిష్యా స్కూల్ లలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,అనంతరం బతుకమ్మకి పూజలు చేసి చిన్నారులతో కలసి నృత్యం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతిని పూజించే గొప్ప తెలంగాణ సంప్రదాయ పండుగ బతుకమ్మ.మన ఇంటి ఆడపడుతూ అందరూ కలిసి ఆడిపాడే ఈ పండుగను మన సాంప్రదాయాలను పిల్లలకు అర్థం అయ్యే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసిన స్కూల్స్ యాజమాన్యాలను అభినందించారు. బతుకమ్మ మరియు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసారు.తొమ్మిది రోజులు నిర్వహించే బతుకమ్మ వేడుకలను ప్రతిఒక్కరు వైభవంగా నిర్వహించుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు వేణు గోపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్





### కాణిపాకంలో మానవహారాలు, ప్రతిజ్ఞ, మొక్కలు నాటి ప్రజలకు అవగాహన

### పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

కాణిపాకం సెప్టెంబర్ 20 స్వర్ణ సాగరం

కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం ఆవరణలో శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పూతలపట్టు శాసనసభ్యులు .డాక్టర్ కలికిరి మురళీమోహన్ పాల్గొని దేవతా వృక్షాలను నాటి, నీరు పోశారు. అనంతరం కాణిపా కంలో మానవహారం, ప్రతిజ్ఞతో ప్రజలకు అవగాహన కల్పించి పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛమైన గ్రామాలు, పట్టణాలు, పచ్చదనం నిండిన ఆంధ్రప్రదేశ్ ను సాధించాలని, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించే దిశగా ఈ కార్యక్రమం ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని ఆయన కోరారు. కాణిపాకం దేవస్థానం ఈవో పెంచల కిషోర్, కాణిపాకం ఆలయ చైర్మన్ మణి నాయుడు, తవణంపల్లె మండల అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాస్కర్ నాయుడు, పూతలపట్టు నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ కో-ఆర్డినే టర్ గిరిధర్ బాబు, బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చిట్టెమ్మ, కా ణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, నాయకులు గోపి మండల నాయకులు, కార్యకర్తలు, ఆలయ పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తుకు దశ దిశ విద్యార్థులే

### - ఏబీవీపీ అభ్యాస వర్గ సమావేశంలో
### - కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

కావలి స్వర్ణ సాగరం సెప్టెంబర్ 20

దేశ భవిష్యత్తుకు దశా దిశా విద్యార్థులేనని కావలి శాసనసభ్యులు దగ్గు మాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు.. కావలి పట్టణం శాంతినగర్‌లోని శ్రీ చైతన్య పాఠశాల (మాస్టర్ స్కూల్ క్యాంపస్)లో శనివారం అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నెల్లూరు విభాగ్ ఆధ్వర్యంలో అభ్యాస వర్గ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు, పోరాట తత్వం, క్రమశిక్షణ అలవర్చుకోవడం అత్యంత అవసరమని సూచించారు. విద్యార్థి సంఘాలు దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. నేను కూడా 1987లో కావలి జేబీ కాలేజీలో చదువుతున్నప్పుడు విద్యార్థి సంఘాల్లో చురుకుగా పనిచేశానని, అదే అనుభవం నన్ను నేటి స్థాయికి తీసుకువచ్చిందన్నారు. ఏబీవీపీ అంటే క్రమశిక్షణకు మరో పేరన్నారు. ఈ సంస్థ విద్యార్థుల్లో క్రమశిక్షణతో పాటు సమాజ సమస్యలపై అవగాహన కలిగేలా చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువులో ఎప్పుడూ రాజీ పడకూడదని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. పాఠ్య పుస్తకాల పాఠాలతో పాటు నిజ జీవిత పాఠాలను నేర్చుకోవాలని, అలా చేస్తేనే సమాజంలో మార్పు తేవచ్చన్నారు. ఏబీవీపీ వంటి సంస్థలు దేశభక్తి, సేవాభావం, సాంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించడానికి వేదికలుగా నిలుస్తాయని ఆయన అన్నారు. ఏఎంసీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, ఏబీవీపీ నాయకులు భరత్, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## షేక్ జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో కోట దళితవాడలో స్వస్థ్ నారి సశక్త్ పరివారి అభియాన్





కోట స్వర్ణసాగరం సెప్టెంబర్ 20

కోట మండలంకోట దళితవాడలో శనివారం మహిళల ఆరోగ్య రక్షణకు స్వస్థ్ నారి సశక్త్ పరివారి అభియాన్ పథకం కార్యక్రమము తిరుపతి జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళితవాడ నార్త్ గిరిజన కాలనీ లోని మహిళలు, గర్భిణీలు,బాలింతలు పాల్గొని వైద్య వైద్య పరీక్షలు చేయించుకుని మందులు తీసుకున్నారు. అంగన్వాడి కార్యకర్తలు,వర్కర్లు, సూపర్వైజర్లు గర్భిణీలకు, బాలింతలకు అందించే పౌష్టిక ఆహారాన్ని తయారుచేసి స్టాల్ రూపంలో ప్రదర్శించారు.ఈ సందర్భంగా షేక్ జలీల్ అహ్మద్ మాట్లాడుతూఈ సందర్భంగా షేక్ జలీల్ అహ్మద్ మాట్లాడుతూసెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2 వరకు ప్రతి గ్రామంలో మహిళల ఆరోగ్య రక్షణకు స్వస్థ నారి సశక్త్ పరివారి అభియాన్ పథకం జరుగుతుందని వైద్యం పై అవగాహన శిబిరాలు నిర్వహిస్తున్నారని,ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని షేక్ జలీల్ అహ్మద్ కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రమేష్ బాబు,అంబరీష్,కోట బిట్ 1 ఎంపీటీసీ దారా సురేష్,టీడీపీ కోట మండల ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి కోటేశ్వరరావు,మైనార్టీ నాయకులు నాయబ్ రసూల్ వైద్య సిబ్బంది,ఏఎన్ఎంలు,గర్భిణీలు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## స్వస్తి నారి స్వశక్తి పరివార్





పెళ్లకూరు స్వర్ణసాగరం సెప్టెంబర్ 20.

మండలంలోని చిల్లకూరు గ్రామంలో శనివారం స్వస్తినారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని స్థానిక గ్రామ సచివాలయం నందు భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎదల నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. డాక్టర్ జితేంద్ర మాట్లాడుతూ మహిళలకు వచ్చే వ్యాధులు, వాటి నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. స్వస్తినారి స్వశక్తి పరివార్ అభియాన్ ద్వారా స్త్రీలకు క్యాన్సర్ సంబంధిత వ్యాధులను గురించి మరియు గర్భిణీ స్త్రీల పౌష్టిక ఆహారం గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందమూడి శివకుమార్, సన్నారెడ్డి వేణు రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు కలిసాచి నరసింహులు పాల్గొన్నారు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టల్లా....వెట్టి చాకిరీ కేంద్రాలా.

- కోట బి.సి హాస్టల్లో మైనర్ బాలుర చేత పనులు చేయిస్తున్న వైనం
- విద్యార్థుల చేత నిత్యం కూరగాయలు వాటర్ క్యాన్లు మోయిస్తున్న వైనం
- నిత్యం రద్దీ ఉండే కోట బజారులో మైనర్ హాస్టల్ విద్యార్థులు మోటార్ సైకిల్ పై షికార్లు
- బాధ్యతా రాహిత్యాంగా వ్యవరిస్తున్న బిసి హాస్టల్ వార్డెన్
- విద్యార్థులు బయట తిరిగితే నాకేం సంబంధం..బీసీ హాస్టల్ వార్డెన్ గజేంద్ర





కోట స్వర్ణసాగరం సెప్టెంబర్ 20

కోట మండలం కోటలోని మండల కాంప్లెక్స్ పరిధిలో ఉన్న బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థులు కూరగాయలు, వాటర్ క్యాన్లు,స్కూటీలపై మోసుకొస్తూ దర్శనమిస్తున్నారు. విద్యార్థులచే హాస్టల్ పనులు చేయించడమే కాకుండా మైనర్లు అయిన విద్యార్థుల చేత ద్విచక్ర వాహనాలను ఇచ్చి పనులు చేపించడం ఎంతవరకు సబబు అని పలువురు విమర్శలు చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే బజారులలో బీసీ హాస్టల్ మైనర్ విద్యార్థులు ద్విచక్ర వాహనాలపై అతివేగంతో వెళ్తున్నారని వారికి ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరిది బాధ్యత అని కొంతమంది వాపోతున్నారు.అయితే శనివారం ఉదయం ద్విచక్ర వాహనంపై వాటర్ క్యాన్లు తెస్తున్న విద్యార్థులను ఓ విలేఖరి తమ సెల్ ఫోన్ లో ఫోటో చిత్రీకరించి ఈ విషయంపై బీసీ సంక్షేమ వసతి గృహం వార్డెన్ గజేంద్ర ను చరవాణి ద్వారా వివరణ కోరగా హాస్టల్ విద్యార్థులు వాటర్ క్యాన్లు తెస్తే నాకేం సంబంధం,హాస్టల్లో పనివారు పని చేపించుకుంటున్నారని, వర్కర్స్ విద్యార్థులచే పని చేయించుకుంటే వార్డెన్ గా నాకేం సంబంధం అని ఆ విలేకరితో వాగ్దానానికి దిగారు. అదేవి ధంగా శ్యామసుందరపురం కాలనీకి చెందిన కొంతమంది విద్యార్థులను తమ హాస్టల్ లో చదువుతున్నట్లు రికార్డులో నమోదు చేసి ఆన్లైన్ చేసి,స్వయంగా హాస్టల్స్ సిబ్బంది, విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా ఉదయం 6 గంటలకు విద్యార్థుల ఇంటి వద్దకు చేరుకొని విద్యార్థుల బయోమెట్రిక్ తంబ్ ను వేయించుకొని వెళుతుండటం గమనార్హం.అయితే ఈ విషయంపై కూడా తమకేమీ తెలియదని అసలు విద్యార్థుల బయోమెట్రిక్ విద్యార్థుల ఇంటి వద్ద మా సిబ్బంది వేపించుకుంటున్నట్లు సమాచారం అసలు తమకి తెలియనే తెలియదని వివరణ అడిగిన విలేకరితో వార్డెన్ గజేంద్ర రుసరుసలాడారు.ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు,కోట ప్రజలు కోరుతున్నారు

# రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు విద్యార్థులు ఎంపిక



పెళ్లకూరు స్వర్ణసాగరం సెప్టెంబర్20.

రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు రోసనూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక అయినట్లు రెస్లింగ్ కోచ్ ఉదయ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని రోసనూరు రాజుపాలెం జడ్పీ హైస్కూల్ లోని పదో తరగతి చదువుతున్న ముత్యాలయ్య, చరణ్ అనే ఇద్దరు విద్యార్థులు ఈనెల 15, 17 తేదీల్లో నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నందు జరిగిన జిల్లా రెజ్లింగ్ మరియు జూడోలో విజయం సాధించి రాష్ట్రస్థాయి జరిగే పోటీల్లో ఎంపిక అయినట్లు వెల్లడించారు. రెసెలింగ్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు రాజు, రవి, వీర రాఘవులు, కృపాల్, వెంకటరాయలు, యస్థాని భాష, సుధాకర్ అభినందించారు.

# కోటంరెడ్డి బాటలో అనుచరుడు వేలూరు



పెళ్లకూరు స్వర్ణసాగరం సెప్టెంబర్20.

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అనుచరుడు వేలూరు కళ్యాణ్ రెడ్డి మానవసేవకే అంకితం అవుతూ ముందుకు సాగుతున్నారు. శనివారం శ్రీకాళహస్తి-సూళ్లూరుపేట రహదారి మార్గంలో సంతవేలూరు గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని అటుగా వెళుతున్న కళ్యాణ్ రెడ్డి ప్రత్యేక చొరవతో తన కారులో ఎక్కించుకొని హుటాహుటిన సూళ్లూరుపేటకు తరలించి వైద్యం చేయించారు. ఇప్పటికే కె ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజా సేవ చేస్తున్న కళ్యాణ్ రెడ్డి... ఎమ్మెల్యే శ్రీధర్ అన్నకు అనుచరుడుగా అదే బాటలో దూసుకెళ్లడం విశేషం. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ పేదల అభివృద్ధి లక్ష్యంగా నెల్లూరు రూరల్ ప్రాంతంలో ప్రజాసేవకే జీవితం అంకితం చేసిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డికి అనుచరుడిగా సేవా దృక్పథంతో ముందుకెళుతున్న కళ్యాణ్ రెడ్డి సేవలను స్థానికులు కొనియాడుతున్నారు. గిరిజనులకు, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు, నిరుపేదలకు కేఆర్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న కళ్యాణ్ రెడ్డిని మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని స్థానికులు కోరుతున్నారు.

# స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి






కనిగిరి స్వర్ణ సాగరం సెప్టెంబర్ 20

స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులై పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం పురపాలక సంఘము ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ నెల థీమ్ "గ్రీన్ ఏపీ" కింద పట్టణంలోని పాదిలి రోడ్ బైపాస్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ పట్టణంలో ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలను తెలుసుకుని ప్రతి ఒక్కరూ గుడ్డ, నార సంచులను వాడాలని సూచించారు. కనిగిరి పట్టణం ప్లాస్టిక్ రహిత పట్టణంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా ఈ సేవా కార్యక్రమాలు పట్టణం వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, వృక్షారోపణ ద్వారానే మన పట్టణం హరితవనంగా మారుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించేందుకు ముందుకు రావాలని పేర్కొన్నారు. పట్టణంలో ప్రధాన రహదారులలో మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు ప్రజలు ముందుకు వచ్చినట్లు తెలియజేశారు. పట్టణంలో ప్రధాన రోడ్లను ప్రజారోగ్య సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు, తదితరులతో కలిసి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, హెల్త్ అసిస్టెంట్ చెన్నకేశవులు, గుడ్ హెల్ప్ రమేష్, కూటమి నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, సచివాలయ, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి

## కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి స్వర్ణ సాగరం సెప్టెంబర్ 20

శిథిలా వ్యవస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించి నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయనున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. సమస్య పరిష్కారంలో భాగంగా శనివారం కనిగిరి పట్టణంలోని ఒంగోలు బస్టాండ్ దర్గా వద్ద ఉన్నటువంటి ప్రజలు ఫిర్యాదు మేరకు ఆయన పర్యటించగా ఆ ప్రాంతంలో పాత విద్యుత్ స్తంభం శిథిలా వ్యవస్థగా మారి ప్రమాద కరంగా మారిందని ప్రజలు భయాందోళన చెందుతున్నామని స్థానిక ప్రజలు చైర్మన్ దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందించి విద్యుత్ శాఖ అధికారులను పిలిపించి శిథిలా వ్యవస్థలో ఉన్న పాత విద్యుత్ స్తంభాన్ని తొలగించి నూతన విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. విద్యుత్ అధికారులు త్వరితగతిన నూతన విద్యుత్ స్తంభం ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ జహీర్ గౌస్ బాషా రఫీ నాయిబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానందుని స్ఫూర్తితో...జయహొ యువత వెబినార్



కనిగిరి స్వర్ణ సాగరం సెప్టెంబర్ 20

నేటి సమాజంలో యువకులు చదువు అయిపోయిన తర్వాత ఉద్యోగాలు రాక, వ్యాపారాలు చేయలేక, ఇంటి బరువు బాధ్యతలు మోస్తూ ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఈ జయహో యువత అనే వేబినార్లో పాల్గొని యువకులు ఇంటి వద్ద నుండే నెలకు 15000 నుంచి 20వేల రూపాయలు సంపాదించుకోవచ్చు అని ఐడియల్ కంప్యూటర్స్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలియజేశారు. యువకులకు కావలసిన గైడెన్స్, స్ట్రాటజీ అండ్ టెక్నిక్స్ నేర్పిస్తామని తెలిపారు.నమ్ము – పనిచెయ్– గెలువు అనే సూత్రంతో ఈ వేబినార్ నిర్వహించడం జరుగుతుందని వివరించారు.ఈ వెభినార్ ఫీజు కేవలం 100/–రూ మాత్రమే అని అన్నారు. 18 సంవత్సరాల పైన యువకులు అందరూ ఈ వెబినారు నందు పాల్గొని వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని ఆయన సూచించారు. మన తలరాతలను మనమే మార్చుకోవడానికి ఇది ఒక గొప్ప వేదిక అని అన్నారు.సెప్టెంబర్ 24 మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు ఉంటుందని తెలిపారు. జూమ్ మీటింగ్ నందు జాయిన్ అవ్వడానికి రిజిస్ట్రేషన్ కొరకు 9441126340 ని సంప్రదించాలని తెలిపారు.

# వారధి ఇండియా ఫౌండేషన్ వారి జిల్లా స్థాయి పోటీలలో కారిపాకం విద్యార్థుల ప్రతిభ.



వరదయ్య పాలెం స్వర్ణ సాగరం సెప్టెంబర్ 20

తిరుపతి ఎస్వీ క్యాంపస్ హైస్కూల్ నందు సమగ్ర శిక్షా వారి ఆధ్వర్యంలో వారధి ఫౌండేషన్ వారు నిర్వహించిన పోటీలలో జడ్పీ హైస్కూల్ కారిపాకం విద్యార్థులు ప్రతిభ చూపారు.విద్యారుల అభ్యాసనాభివృద్ధి లో సోషల్ మీడియా పాత్ర అనే అశం పై డిబేట్ విభాగంలో ప్రణతి,మహా శ్వేత, జోషిక, మునిలోహిత రెండవ స్థానం , వ్యాసరచన పోటీలలో ముని తేజశ్రీ ,పవన్, బాలకృష్ణ తృతీయ స్థానం పొందారు .జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కారెపాకం విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభ సాధించడం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి కారెపాకం విద్యార్థులు జిల్లా స్థాయి ర్యాంకులు సాధించడం అభినందనీయం అని తెలిపారు.గైడ్ టీచర్లు పూడి.శ్రీనివాస్ యాదవ్, మనోహర్ లను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుష్యంత రెడ్డి ,వెంకట రమణ, మీరయ్య, మునెమ్మ, ఏడుకొండలు, వెంకటేశ్వర్లు, కుమార్, విద్యార్థులు పాల్గొనారు

# విద్యార్థి దశ నుండే పరిసరాలు పరిశుభ్రత

కనిగిరి స్వర్ణ సాగరం సెప్టెంబర్ 20



పరిసరాలను పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారని, విద్యార్థులు పాఠశాల దశ నుండే పారిశుధ్యం, పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన కల్గి ఉండాలని మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. శనివారం పురపాలక సంఘంలో స్వచ్ఛత హీ సేవ 2025లో భాగంగా కనిగిరి మోడల్ స్కూల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ కనిగిరి పురపాలక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న స్వచ్ఛత హీ సేవ – 2025 ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా మోడల్ స్కూల్ లో విద్యార్థులతో స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. విద్యార్థులకు స్వభావ స్వచ్ఛత – సంస్కార స్వచ్ఛత అనే థీమ్ పై వివరణాత్మకంగా అవగాహన కల్పించామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల వేరు వేరు సేకరణ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, శుభ్రతను అలవాటు చేసుకోవడం వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు హ్యూమన్ చైన్ ఏర్పాటు చేసి ‘SHS2025” అనే సందేశాన్ని ప్రతిబింబించారు. విద్యార్థుల ఉత్సాహభరిత పాల్గొనికతో కార్యక్రమం ప్రేరణాత్మకంగా జరిగింది. విద్యార్థులకు పారిశుధ్యం, పరిసరాల పరిశుభ్రత గూర్చి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, శానిటరీ సెక్రటరీలు, పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవ భక్తుల సౌకర్యార్థం ఆటో, సుమో స్టాండ్ వారితో భేటీ అయిన సీఐ ఎస్ జయచంద్ర

రేణిగుంట స్వర్ణ సాగరం సెప్టెంబరు 20





పట్టణ అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ ఎస్. జయచంద్ర రేణిగుంట రైల్వే స్టేషన్ సమీపంలోని ఆటో స్టాండ్, సుమో స్టాండ్ డ్రైవర్లతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సీఐ ఎస్ జయచంద్ర మాట్లాడుతూ రాబోయే తిరుమల బ్రహ్మోత్సవాలు నిమిత్తం దేశ విదేశాల నుండి పెద్ద సంఖ్యలో యాత్రికులు రేణిగుంట రైల్వే స్టేషన్ కి విచ్చేస్తారు. విచ్చేసే శ్రీవారి భక్తులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని సూచించారు. అదేవిధంగా యాత్రికులపై అధిక చార్జీలు వసూలు చేయరాదని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులు కలిగించరాదని స్పష్టం చేశారు.

# కోదండపాణి మరణం బహుజన ఉద్యమాలకు తీరనిలోటు




ఐరాల సెప్టెంబర్ 20 స్వర్ణ సాగరం

ఐరాల లో జరిగిన సంతాప సభ ఘనంగా నివాళులు అర్పించిన ఐరాల మండల బహుజన నాయకులు ఐరాల మండల కేంద్రంలో శుక్రవారం ఐరాల మం డల కేంద్రంలో బహుజన నాయకులు కీ, శే, కోదండపాణి సంతాప సభ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు హాజరై కోదండపాణి దళిత, బడుగు బలహీన వర్గాలకోసం అనేక పోరాటాలు, సేవా కార్యక్రమాలు చేశారని కొని యడారు కోదండపాణి తో తమకు వున్న అనుబంధాలు, అతనితో గడిపిన జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఘనం గా నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి అండగా వుంటూ అన్ని విధాలా ఆదు కొంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాకాల మార్కెట్ యార్డ్ చైర్మన్ కె, సుధాకరయ్య, కోదండపాణి కుమారుడు హరీష్, ఐరాల మండలం సీనియర్ దళిత నాయకులు ఆనందరావు, ఎన్, ఆర్ వెంకటరత్నం, సంగీతం సిద్దయ్య మూర్తి,ఐకుట్టి విశ్వనాథం, రాజేంద్ర ఐరాల అవార్డు రవి, నటరాజ్, రాజేంద్ర, పి, సురేంద్రబాబు, యుగంధర్, చినకాంపల్లి నరేష్,ఐకుట్టి వెంకటస్వామి, వానాద్రి,సామిరెడ్డిపల్లి రవి, రత్నగిరి మోహన్,జీను రాజశేఖర్, బ్రహ్మతేజ, మాజీ పంచాయతీ కార్యదర్శి బొజ్జయ్య, తవణంపల్లి భాస్కర్, పుత్తూరు ఏకాంబరం,తవణంపల్లి చంద్రబాబు, వినోద్ కుమార్, నూతన ప్రసాద్, కొత్తపల్లి బాబు, కృపానందం, ఐరాల శీను, గుట్టక్రిందపల్లి మురళి, మొరపగుట్టపల్లి సురేష్, గొడుగుచింత బాబు,మరియు యువకులు మహిళలు పాల్గొన్నారు.

# గోతులమయం గా డి వడ్డిపల్లి రోడ్డు

## అవస్థల్లో ప్రయాణికులు ..పట్టించుకోని అధికారులు

స్వర్ణ సాగరం ప్రతినిధి దక్కిలి

దక్కిలి : మండలంలోని పలు రోడ్లు గోతులమయంగా ఉన్నాయి. దీంతో ఆయా గ్రామాలకు వెళ్లాలంటే ప్రజలు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావు. మండలం లోని మాధవాయపాలెం, డి వడ్డిపల్లి గ్రామాలకు వెళ్లే రోడ్డు గోతుల మయంగా తయారయ్యి నరకానికి నకల్లు గా మారాయి. రాపూరు వెంకటగిరి జాతీయ రహదారి నుండి మాధవయ్య పాలెం, దేవులపల్లి, డి వడ్డిపల్లి వరకు సుమారు 7 కిలోమీటర్లు ఈ రోడ్లలో ప్రయాణం అంటే ఎప్పుడు ఎలాంటి ప్రమాదం చోటుచేసుకుంటుందో అన్న భయం ప్రజల్లో తేలేత్తుతుంది. రోడ్డు గోతుల తో ఉండడంతో చిన్నపాటి చినుకులు రాలిన గోతుల్లో నీళ్లు చేరి గోతులు కనిపించని పరిస్థితి నెలకొంది. దీంతో ఆయా గ్రామాల ప్రజల అవస్థలు వర్ణణాతీతం. ఏళ్ల తరబడి ప్రజలు అవస్థలు పడుతున్నా అటు నాయకులు, ఇటు అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. అదేవిధంగా వికె వైసముద్రం, పాతనాలపాడు మాదిగ పల్లి ప్రజలుకు రోడ్డు లేక ఎన్నో ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్లపై ఉన్న గోతులను పూడ్చి అవస్థలు తప్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# మానవత్వ స్వచ్ఛంద సంస్థ ఇన్నర్ విల్ క్లబ్ మరియు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం



స్వర్ణ సాగరం వెంకటగిరి

తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణం ఎన్జీవో కాలనీ నందు మానవత్వ స్వచ్ఛంద సంస్థ ఇన్నర్ విల్ క్లబ్ మరియు సమరత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా రోడ్లకు ఇరువైపుల మొక్కలు నాటారు ఈ సందర్భంగా ssf స్టేట్ కన్వీనర్ ఇన్నర్ విల్ సెక్రెటరీ మరియు మానవత డైరెక్టర్ అద్దంకి విజయలక్ష్మి మాట్లాడుతూపర్యావరణంను, కాపాడటానికి, వాతావరణాన్ని సమతుల్యతగా ఉంచడానికి చెట్లు ప్రధాన భూమికను పోషిస్తాయన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావడం అభినందించదగ్గ విషయం అన్నారు. ప్రజలందరూ ఇలాంటి కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి రమణారెడ్డి, ఎం సుధాకర్ నాయుడు, కె ప్రభాకర్, ఏ మల్లమ్మ ,బత్తుల బేగం, త్రీవిక్రమదాసు, శారద, మంజుల. పాల్గొన్నారు

# బిజెపి నాయకురాలు రావి దేవిక చౌదరి మొక్కలు నాటే కార్యక్రమం




స్వర్ణ సాగరం ప్రతినిధి వెంకటగిరి

భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా వెంకటగిరి నియేజకవర్గ బీజేపీ నాయకురాలు రావి దేవికాచౌదరి బాలయాపల్లి మండలం నిడలి SC కాలనీ నందు జామ,మామిడి లాంటి పెరటి మొక్కలతోపాటు వివిధ అడవి జాతి మొక్కలను గ్రామ ప్రజలకు ఉచితంగా అందించి వారి గృహ సముదాయాల నందు మొక్కలను నాటి భారత ప్రధాని నరేంద్ర మోడీ కి శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా మండల పరిధిలోని వెంగమాంబపురం గ్రామంలో జరిగిన వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు ఇతర నాయకులు తదితరులు ఉన్నారు

# స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో మేఘాల దేవి



కొయ్యలగూడెం స్వర్ణ సాగరం

పోలవరం నియోజకవర్గం కొయ్యలగూడెం లో పరింపూడి సచివాలయం వద్ద ఈవో సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని, మొక్కలు నాటిన రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగిరెడ్ల మేఘలా దేవి గారు,ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది,వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# అక్టోపస్ మాక్ డ్రిల్ ఉగ్రవాద నిరోధక వ్యాయామం






కాణిపాకం ,సెప్టెంబర్ 20 స్వర్ణ సాగరం

కాణిపాకం,ఆక్టోపస్ మాక్ డ్రిల్ ఉగ్రవాద నిరోధక వ్యాయామం. కాణిపాకం శ్రీ వరసిద్ది వినాయక స్వామివారి ఆలయం నందు శుక్రవారం రాత్రి ఆక్టోపస్ ఆధ్వర్యంలో ఆక్టోపస్ మాక్ డ్రిల్ ఉగ్రవాద నిరోధక వ్యాయామం, నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఏఎస్పీ నందకిషోర్, ఆక్టోపస్ డిఎస్పి తిరుమలయ్య పోలీసు శాఖ, రెవెన్యూ, అగ్నిమాపక, మరియు ఆరోగ్య శాఖల అధికారులు ఇతర అధికారుల ఆధ్వర్యంలో ముందుగా ఉగ్రవాదులు దాడులను నివారించడానికి ఎలా ప్రణాళిక నిర్వహించుకుని తరువాత ఆలయం వద్దకు విచ్చేసి మార్క్ డ్రిల్ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో చిత్తూరు డిఎస్పి సాయినాథ్, సి.ఐ శ్రీధర్ నాయుడు, చిత్తూరు పోలీస్ శాఖ అధికారులు, ఐరాల ఎమ్మార్వో లోకేశ్వరి, పీహెచ్సీ డాక్టర్ రాజేశ్వరి, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఏ.ఈ శివాంజనేయులు, పవన్, కాణిపాకం ఎస్సై నరసింహులు యాదవ్, బాంబు స్క్వాడ్ బృందం, అగ్నిమాపక శాఖ బృందం, ఆక్టోపస్ బృందం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నవజీవన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో హెచ్ఐవి మరియు ఎయిడ్స్ పై అవగాహన.

## నవజీవన్ మేనేజర్ కే బాలాజీ.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) సెప్టెంబర్ 20.

తిరుపతి జిల్లా నాయుడుపేటలో నవజీవన్ ఆర్గనైజేషన్ – సి.సి– పి.యు– ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో " ఇంటెన్సిఫైడ్ ఐ.ఇ.సి క్యాంపెయిన్" కార్యక్రమం ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై జడ్పీ హైస్కూల్ ప్రాంతంలో అవగాహన కల్పించడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం సహకారంతో ఈరోజు నవజీవన్ ఆర్గనైజేషన్ –సి.సి– పి.యు– ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో " ఇంటెన్సిఫైడ్ ఐ.ఇ.సి క్యాంపెయిన్" కార్యక్రమం ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన సదస్సును నాయుడుపేట లోని " జెడ్.పి.పి.హైస్కూల్" నందు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో భాగముగా ప్రాజెక్ట్ మేనేజర్ అయిన కె. బాలాజి మాట్లాడుతూ, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాప్తి కారకాలు, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ లక్షణాలు, అవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమా జములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, డ్రగ్స్ వాడకం వలన కలిగే ఇబ్బందులు, కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఎ.ఆర్.టి మందులు, ఏ.పి.శాక్స్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ, మీ ద్వారా తెలియని వాళ్లకు తెలియజేయమని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కె. మీనాకూమారి, ఉపాధ్యాయులు ఆర్. రవికుమార్, కె. రాఘవేంద్ర, ఇతర ఉపాధ్యాయులు, ఓ.ఆర్. డబ్ల్యూలు టి. శ్రావణి, యమ్. సాయి లక్ష్మి, పి.ఇ లు మరియు 155 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. తదుపరి విద్యార్థులు తో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్గించడం జరిగింది. తదుపరి అగ్రహారపేట ఏరియాలో హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కల్పించడం కోసం మీటింగ్ మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో 60 మంది ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. వీరిలో 16 మంది ప్రజలుకు నవజీవన్ సంస్థ ఎ.యన్.యమ్ జి.శ్రీలత ద్వారా హెచ్.ఐ.వి పరీక్షలు చేయించి వారి స్థితిని వారికి తెలియజేయడం జరిగింది.



# పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో కుమార్ ఎమ్మార్వో శివయ్య



శాంతిపురం స్వర్ణసాగరం న్యూస్



శాంతిపురం మండలం లోని కెనమాకులపల్లి పంచాయతీ బోయినపల్లి గ్రామం లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ అనే కార్యక్రమంలో టిడిపి నాయకులతోపాటు ఎంఆర్ఓ శివయ్య ఎంపీడీవో కుమార్ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ పరిశుభ్రత అనేది ప్రతి పౌరుడు మౌలిక బాధ్యత అని స్వచ్ఛత లేకుండా ఆరోగ్యం అభివృద్ధి సాధ్యం కాదు అని రాష్ట్రప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛంద కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుగ్గాపాల్గొని తమ ఇంటి నుండి వీధుల వరకు పరిశుభ్రతను కాపాడాలని ప్రతి ఒక్కరూ ఇంటిలోని చెత్తను కుండీలో వేసుకుని చెత్త బండిలో వేయాలనిపిలుపునిచ్చారు అంతేకాకుండా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకై మొక్కలు నాటాలని ఆ మొక్కలు పెద్దవైతే ప్రశాంతమైన గాలివీస్తుందని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని ఆయన చెప్పు నాయకులతో కలిసి మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ స్వాతి టిడిపి మండల అధ్యక్షుడు నందిగాంఉదయ్ కుమార్ నాయుడు కుప్పం బీసీ సెల్ అధ్యక్షుడు ఈడుగ రమేష్ మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ఆర్ఎస్ నాగరాజు జనార్ధన్ NP శివకుమార్ పాల్గొన్నారు

# చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయండి-గద్దల. మునేయ్య

## ఏపీ ప్రజాసంఘాల ఐక్యవేదిక పిలుపు






స్వర్ణ సాగరం ప్రతినిధి దక్కిలి

తిరుపతి జిల్లా దక్కిలి మండల కేంద్రమైన కార్యాలయంలో ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు గద్దల మునెయ్య మాట్లాడుతూ తిరుపతి జిల్లా దక్కిలి మండలం ఎక్స మోపూర్ రోడ్డు సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన మందిర స్థలాన్ని తమిళనాడు రాష్ట్రాలకు చెందిన దురాక్రమ న దారులు గత సంవత్సరం కాలం నుండి, ఆక్రమించుకొని ఉంటే ఈ విషయం మీద ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో దక్కిలి మండల తహశీల్దార్ గారికి అనేకసార్లు ఫిర్యాదు చేయడం జరిగినది. అంతేకాకుండా స్థానిక శాసనసభ్యులు సమస్యను పరిష్కరించమని మండల అధికారులు కు సిఫార్సు చేసినప్పటికి,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన మందిర స్థలాన్ని దురాక్రమనకు ప్రయత్నం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఏపీ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 22న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల . దళిత గిరిజన.సంఘాల కుల సంఘాల వామ పక్షి పార్టీ నాయకులు, పాల్గొని జయప్రదం చేయాలని ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# అమ్మవారి వేషధారణలతో సెయింట్ ఆగ్నేష్ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ దసరా వేడుకలు.






తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషించింది.

- ఎస్సై ఖాదర్ పాషా.

ప్రపంచ నీకి చాటి చెప్పేలా బతుకమ్మ సంబరాలు నిర్వహించడం చాలా సంతోషం.

- కరస్పాండెంట్ పాసాల ఆంథోనీ.

స్వర్ణ సాగరం డోర్నకల్,సెప్టెంబర్ 20

బతుకమ్మ పండుగ అనేది తెలంగాణలో ముఖ్యమైన పండుగ అని తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పండుగ ప్రధాన పాత్ర పోషించిందని ఎస్సై ఖాదర్ పాషా అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సెయింట్ ఆగ్నేస్ పాఠశాల ప్రిన్సిపాల్ హెలెన్ రాణి, ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ, దసరా పండుగ వేడుకలను ఆట పాటలతో ఘనంగా నిర్వహించారు. ముందుగా పూలతో బతుకమ్మ పేర్చి బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండుగ విశిష్టత తెలిసేలా దేవీ నవరాత్రులలో దేవతల వేషధారణలతో విద్యార్థిని విద్యార్థులు పలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి తొమ్మిది మంది దేవతల విశిష్టతను వివరించడం జరిగింది. దేవతల వేషధారణాలు ప్రజలకు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పసాల ఆంటోని మాట్లాడుతూ.. మహిళలు పూలతో జరుపుకునే ప్రత్యేకమైనటువంటి పండుగ బతుకమ్మ అని తెలియజేశారు. తెలంగాణలో అతి పెద్ద పండుగ బతుకమ్మ పండుగ గొప్పదనం గురించి విద్యార్థులకు తెలియజేయడం చాలా సంతోషకరమని, ఈ పండుగ పట్ల ప్రతి విద్యార్థులకు అవగాహన ఉండే విధంగా ఈ వేడుకను ప్రతి యేటా నిర్వహిస్తామని, మండల ప్రజలకు ముందస్తు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ముందస్తు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థులకు బతుకమ్మ పండుగ విశిష్ట గురించి తెలియజేశారు. అదేవిధంగా డ్రగ్స్, సైబర్ క్రైమ్ గురించి విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాటి అడ్డుని నేటీ ఎమ్మెల్యే ఆదేశంతో తొలగించిన అధికారులు

నాటి రోడ్డు విస్తరణలో రాకపోకలకు అడ్డుగా మిగిలిపోయిన కరెంటు స్తంభం నేటికీ తొలగింపు

రేణిగుంట స్వర్ణ సాగరం సెప్టెంబర్ 20

రేణిగుంట పట్టణంలోని బస్టాండ్ కూడలిలో రోడ్డు విస్తరణ సమయాన రోడ్డుకి మధ్యలో వాహనదారులకు అడ్డుగా సంవత్సరాలుగా నిలిచి ఉన్న కరెంటు స్తంభ సమస్యను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో తొలగించి వాహనదారులకు చోదకులకు ఇబ్బంది లేకుండా చేశారు. నిత్యం వందలాది వాహనాలు ఈ రోడ్డుపై ప్రయాణిస్తుండగా, స్తంభం కారణంగా రాకపోకలు అడ్డంకులకు గురయ్యాయి. తరచూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడటమే కాకుండా, రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉండేది. ఈ సమస్యపై స్థానిక ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ పరిష్కారం దొరకలేదు. వాహన ప్రమాదాల భయం స్థానిక ప్రజల ఆందోళనగా మారింది.



ప్రజల సమస్యను గమనించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి వెంటనే విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రేణిగుంట తెలుగుదేశం నాయకులు, పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, కన్నారెడ్డి, సీఐ ఎస్ జయచంద్ర, ఈవో మాధవి, ఎలక్ట్రికల్ ఏఈ పుణ్యకోటి, సంబంధిత శాఖ స్పందించి, స్తంభాన్ని తొలగించి, కొత్త ప్రదేశంలో ఏర్పాటు చేశారు. ఈ చర్యతో రహదారిపై రాకపోకలు సాఫీగా సాగుతుండగా, వాహనదారులు, స్థానికులు ఎమ్మెల్యేకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మహబూబ్ భాషా మాట్లాడుతూ ప్రజల భద్రత, సౌకర్యం కోసం ఎల్లప్పుడూ సమస్య ఎక్కడ ఉన్నా వెంటనే పరిష్కారం చూపించడానికి ఎమ్మెల్యే ముందుంటారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పట్టణ అర్బన్ పోలీస్ స్టేషన్ సీఐ ఎస్ జయచంద్ర, పంచాయతీ ఈవో మాధవి, విద్యుత్ శాఖ ఏఈ పుణ్యకోటి, తెలుగుదేశం నాయకులు పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, కన్నా రెడ్డి, రవి, నవాబ్, నియోజకవర్గ టీడీపీ మైనారిటీ నాయకుడు ఎస్ ఆఫ్రోజ్, జయ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

- సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి,



స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి,

శ్రీకాళహస్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సమావేశానికి సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. హైకోర్టు మరియు 12వ అదనపు జిల్లా జడ్జ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టబడింది.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాలు, మహిళా భద్రత, ఉచిత న్యాయ సేవా చట్టం, వరకట్న నిరోధక చట్టం, బాల్య వివాహాల నిర్మూలన చట్టం వంటి విషయాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని సూచించారు. ముఖ్యంగా డ్వాక్రా గ్రూప్ మహిళలు ఈ చట్టాలను తెలుసుకోవడం అత్యవసరమని ఆమె పేర్కొన్నారు."మన ఇంట్లో పిల్లలకు మంచి చెడు తేడా మనమే నేర్పించాలి. మహిళలు ఆత్మనిర్భరంగా ఎదగడానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోంది. వాటిని సక్రమంగా వినియోగించుకోవాలంటే అవగాహన తప్పనిసరి," అని ఆమె వివరించారు.డ్వాక్రా మహిళలలో ఎక్కువగా ఆర్థిక లావాదేవీలు, అప్పులు, డబ్బు సంబంధిత కేసులు ఎదురవుతున్నాయని, ఇలాంటి సమస్యల్లో జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు.అలాగే, "మీకు ఏదైనా సమస్యలు ఉంటే కోర్టుకు అర్జీ రూపంలో సమర్పిస్తే ఉచిత న్యాయ సహాయం అందుతుంది. అదేవిధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 15100 ద్వారా కూడా మీ సమస్యలను తెలియజేయవచ్చు," అని తెలిపారు .కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియ, మున్సిపల్ కమిషనర్, టూ టౌన్ సిఐ, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం అనంతరం సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి శ్రీకాళహస్తి సబ్ జైలును సందర్శించారు. ఖైదీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, తగిన సలహాలు ఇచ్చారు.అవగాహన కార్యక్రమం ద్వారా మహిళల్లో చట్టాలపై అవగాహన పెరిగిందని పాల్గొన్న అభిప్రాయపడ్డారు.

# గుంతలు పూడ్చిన ఎస్సై సునీల్

నాగలాపురం -స్వర్ణ సాగరం,సెప్టెంబర్ 20:



నాగలాపురం మండలం కృష్ణాపురం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మలుపు వద్ద పుత్తూరు -చెన్నై హైవే భారీ గుంతలు ఏర్పడడంతో గత నాలుగు రోజుల కురుస్తున్న వర్షాలకు గుంతలు మొత్తం వర్షపు నీరు నిండిపోవడంతో వాహనదారులకు గుంతలు కనిపించకుండా పోవడం తరచూ ప్రమాదాలు జరుగుతుండడంతో వెంటనే స్పందించిన నాగలాపురం సబ్ ఇన్స్పెక్టర్ సునీల్ తన సొంత నిధులతో జెసిబి సహాయంతో హైవేపై ఉన్న గుంతలను మట్టితో పూడిపించారు. అదేవిధంగా రోడ్డు పై వర్షపు నీరు నిలిచిపోవడంతో రోడ్డుకి ఇరువైపులా మట్టిని తొలగించి నీరును కాలువలకు వెళ్లే విధంగా చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామస్తులు,వాహనదారులు సబ్ ఇన్స్పెక్టర్ సునీల్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# సర్పంచ్ ఆధ్వర్యంలో స్వస్తి నారి స్వశక్తి

స్వర్ణసాగరం బుచ్చినాయుడు కండ్రిగ



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన స్వశక్తి కార్యక్రమాన్ని మండలంలోని కాంపాలెం గ్రామంలో సర్పంచ్ మునిరాశ ఆధ్వర్యంలో మండల వైద్యశాఖ అధికారి ఉదయ్ కుమార్ అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ స్త్రీల కోసమే ప్రవేశపెట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్త్రీలకు సంబంధించిన వ్యాధులు, చికిత్సలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని మండలంలోని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ జబ్బులు దాచిపెట్టుకుని ఉండడం వలన మనకి ఇబ్బంది అని, వారు వైద్యుని యొక్క సలహాలు తీసుకొని వైద్యం చేసుకోవాలని ఆయన తెలిపారు ఈ అవకాశం ప్రతి ఒక్కరూ మహిళ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం మహిళల కోసమే ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో, వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం మండలాధ్యక్షుడు కె.మునిరామయ్య కి ఘన సత్కారం



రేణిగుంట స్వర్ణ సాగరం సెప్టెంబర్ 20

రైతు సంఘం రేణిగుంట మండల అధ్యక్షుడుగా ఎన్నికైన ముని రామయ్య సొంత గ్రామమైన ఎరమరెడ్డి పాలెం లో ఆ గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు చంద్ర, మోహన్ మాట్లాడుతూ ఎర్రమరెడ్డి పాలెం గ్రామం మరియు వారి వ్యవసాయ భూములు 1954లో కృష్ణమాచార్య అనే ఇనాంమదారులు హైకోర్టులో 113.13 సెంట్లు అని మాత్రమే జడ్జిమెంట్ ఇచ్చారు. 1972లో కొంతమందికి ఆయన వాటాలో భూమి విక్రయించారు. ఆ భూములు ఏపీఐఐసీ వారు తీసుకొన్నారు. ప్రస్తుతం ఆయన కుమారులు వచ్చి రైతుల భూములు మావే అంటూ గొడవకి వస్తున్నారు. అయినా రైతుల తరఫున ముని రామయ్య గట్టిగా పోరాడుతూనే ఉన్నారు. అలాగే కే.ఎస్ రామానుజం అనే వ్యక్తి భూ ఆక్రమణకు వచ్చి ఇబ్బంది పెడుతుంటే వారిని కూడా ఎదుర్కోవడం జరిగింది. 1994 లో గ్రామస్తులకు అనుకూలంగా ఆర్ డి ఓ కోర్టు తీర్పు ఇచ్చింది. 2001 సీసీఎల్ఆర్ కోర్టు కూడా రైతులు కనుకూలంగా తీర్పునిచ్చింది. 2002లో ఆ గ్రామస్తులు నీటి కొరతతో ఇబ్బంది పడుతుంటే వాటర్ హెడ్ ట్యాంక్ కూడా నిర్మాణం చేయించడం జరిగింది. 2005లో ఈ గ్రామానికి చెందిన చెరువును ఆక్రమించేందుకు ప్రయత్నించగా అడ్డుకొని ఆ చెరువును గ్రామానికి అంకితం చేయడం జరిగింది. అంతేకాదు ఆ గ్రామంలో శ్రీ రామాలయ నిర్మాణంలోనూ, గ్రామ అభివృద్ధిలోనూ,ప్రతి పనిలోనూ ముని రామయ్య కీలక పాత్ర పోషించారు అనడంలో సందేహం లేదు. అందుకే ఆ గ్రామస్తుల హృదయాన్ని గెలుచుకోగలిగాడని అన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల అధ్యక్షుడిగా ఎన్నికైన మునిరామయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో తాను గ్రామస్తులకే కాదు రేణిగుంట మండల రైతులందరికీ అండగా ఉంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.రంగయ్య, పి.హేమలత మునిరామయ్యకు శనివారం నాడు పత్రికా ప్రకటన ద్వారా అభినందనలు తెలియజేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి ఉపశమనం ఎంపీ చొరవతో సమకూరిన ఆధునిక వైద్య పరికరాలు.



ఏలూరు స్వర్ణ సాగరం

అర కొర సౌకర్యాలు, వైద్య పరికరాల కొరతతో ఇబ్బంది పడుతున్నహా ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి కొంతహా స్వాంతన చేకూరనుంది. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చొరవతో రూ. కోటిహావిలువైన వైద్య పరికరాలుహాసమకూరాయి. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద గెయిల్ ఇండియా ద్వారా కోటి రూపాయల విలువైన వైద్య పరికరాలు అందాయి, ప్రభుత్వ ఆసుపత్రికి అవసరమైన అనస్థీషియా వర్క్ స్టేషన్ పరికరాలు, కార్డియోటోకోగ్రఫీ మెషిన్లు, కంప్యూటెడ్ రేడియోగ్రఫీ సిస్టమ్ (ఎక్స్‌రే క్యాసెట్ రీడర్), హెమటాలజీ అనలైజర్ (ఓపెన్ లూప్), హెమటాలజీ అనలైజర్ (ఓపెన్ లూప్), ఐసిఈ లైన్డ్ రిఫ్రిజిరేటర్లు కోరుతూహాఈ ఏడాది మార్చిలో గెయిల్ ఇండియా కు ఆసుపత్రి సూపరింటెండెంట్ పేరుతో లేఖ రాశారు. సీఎస్ఆర్ కింద నిధులు కేటాయించి ఈ వైద్య పరికరాలు ఏర్పాటు చేయాల్సిందిగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరడంతో గెయిల్ ఇండియా సానుకూలంగా స్పందించి నిధులు కేటాయించింది, తాజాగా శుక్రవారం రాత్రి వైద్య పరికరాలు ఆసుపత్రికి చేరాయి. వాటిని కొద్దిరోజుల్లోనే రోగులకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆసుపత్రి వర్గాలు తెలియచేశాయి. దీనిపై హర్షం వ్యక్తం చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఆసుపత్రి అభివృద్ధికి తాను శాయశక్తులా కృషి చేస్తానని, భవిష్యత్తులో మరిన్ని వసతుల కల్పనకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.

# నాయుడుపేట ఏఎంసి కార్యాలయంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర.



ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) సెప్టెంబర్ 20.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని ఈరోజు మన నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కార్యాలయంలో ఏఎంసీ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ గారు హాజరై స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి ప్రాంగణంలో స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కిల్లారి గోపి , డైరెక్టర్లు గోని బాబు ,కామిరెడ్డి కేశవరెడ్డి ,గిండి సతీష్ మరియు కూటమి నాయకులు మల్లం విజయ్, బాలు శెట్టి, తల్లారి శ్రీను, కుంపటి శీను,సగ్గం మహేష్ ,వీరమహిళలు రోహిణి గారు, సల్మా మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభివృద్ధికై శ్రమించాలి



స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిక

మండల కేంద్రంలోని నెలవాయి సి ఆర్ సి ఉపాధ్యాయుల సమావేశం సి ఆర్ సి ప్రధానోపాధ్యాయురాలు హరిప్రియ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి ముని సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులను గ్రేడులుగా విభజించి సీ గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఉపాధ్యాయులను కోరారు. తెలుగు, ఇంగ్లీషు ,గణితము పై విద్యార్థులకు బేసిక్ నాలెడ్జ్ శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు సి ఆర్ సి కార్యదర్శి సమితి వెంకటేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కెనమాకులపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

శాంతిపురం స్వర్ణసాగరంలో




ప్రజలు ఆరోగ్య పరిరక్షణకు ప్రథమ బాధ్యతగా భావిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా కెనమాకులపల్లి గ్రామంలో స్వస్త్ నారి శక్ పరివారి ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు శాంతిపురం ప్రభుత్వ ఆసుపత్రి వారి సహకారంతో జరిగిన శిబిరాన్ని స్థానిక టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు శాంతిపురం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సిబ్బంది ఈ శిబిరంలో పాల్గొని ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు బిపి .షుగర్ .క్యాన్సర్. రక్తపోటు. గుండెకు గర్భిణీలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందించారు ఈ సందర్భంగా పలువురు స్థానికులు వైద్య పరీక్షలు చేయించుకుని లబ్ధి పొందారు వైద్య సేవలు అందుబాటులో లేని ప్రాంత ప్రజలకు ఈ తరహాలు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో మేలు చేస్తాయని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో శాంతిపురం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సిబ్బంది టిడిపి నాయకులు కుప్పం బీసీ సెల్ అధ్యక్షుడు ఈడుగా రమేష్ కోదండయ్య రాజు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# యూత్ హీరో రూటేందుకు మారుస్తున్నట్టు

కిరణ్ అబ్బవరం కొత్త సినిమా కె రాంప్ కు సంబంధించి ఇప్పటిదాకా రెండు టీజర్లు వచ్చాయి. యూత్ ఫుల్ గా ఉన్నాయి. తను ఇప్పటిదాకా ట్రై చేయని కొత్త కామెడీ టింజ్ ట్రై చేసిన కిరణ్ వెరైటీ టైమింగ్ తో ఆకట్టుకునే ప్రయత్నం చేశాడు. ఒక యుట్యూబ్ రివ్యూయర్ ని ఇమిటేట్ చేయడం దగ్గరి నుంచి అమ్మాయిల మీద వేసే జోకులు దాకా రకరకాల షేడ్స్ చూపించాడు. ఇదంతా బాగానే ఉంది కానీ కావాల్సినన్ని బూతులు జొప్పించడం యువతకేమో కానీ ఫ్యామిలీ ఆడియన్స్ కి కొంచెం ఎబెట్టుగా అనిపించేలా ఉంది. బూతుని నేరుగా వాడకుండా అది ఏ బూతో స్పష్టంగా అర్థమయ్యేలా డైలాగులు రాసుకున్నారు. ఇక్కడ గమనించాల్సింది ఏంటంటే ఇలాంటి డబుల్ మీనింగ్స్ ఉంటే యూత్ ఎక్కువగా అట్రాక్ట్ అవుతారనే అంచనా ఏమైనా కిరణ్ లో ఉందేమో చూడాలి. ఒకవేళ అదే అయితే ఇది నిజం కాదని గుర్తించాలి. ఎందుకంటే ఇటీవలే విడుదలైన సెన్సేషన్ లిటిల్ హార్ట్స్ లో ఒకటి రెండు తప్ప ఎక్కడ అసభ్యత, ద్వందార్థాలు లేవు. క్లీన్ ఎంటర్ టైన్మెంట్ తో దర్శకుడు సాయి మార్తాండ్, హీరో మౌళి మెప్పించారు. కానీ కె రాంప్ దానికి పూర్తి విభిన్నంగా అనిపిస్తోంది. కథ పరంగా సింపుల్ గానే అనిపిస్తోంది. కేరళకు చదువు కోసం వెళ్లిన ఓ అల్లరి కుర్రాడు అక్కడి అమ్మాయిని ప్రేమించి ఏం చేశాడనే పాయింట్ మీద రూపొందించారు. ఫ్లాపులను పక్కనపెడితే ఎస్ఆర్ కళ్యాణ మండపం, సమ్మతమే, వినరో భాగ్యము విష్ణు కథ, క ఇలా ఒక ఫ్లోలో క్లీన్ ఎంటర్ టైన్మెంట్ తో వెళ్తున్న కిరణ్ అబ్బవరం కేవలం ట్రెండ్ ని ఫాలో అవుతూ టార్గెట్ ఆడియన్స్ కోసం రూటు మార్చాడా లేక తనలో మరో కోణం కూడా ఉందని నిరూపించుకోవడానికి ఇలా చేశాడా అనేది వేచి చూడాలి. వచ్చే నెల 18 విడుదల కాబోతున్న కె రాంప్ కు పోటీగా సిద్ధూ జొన్నలగడ్డ తెలుసు కదా వస్తోంది. అదేమో సాఫ్ట్ ట్రయాంగిల్ లవ్ స్టోరీ. కె రాంప్ ఏమో ఊర మాస్ సరదా ప్రేమకథ. కిరణ్ అబ్బవరంకు దిల్ రుబా చేసిన గాయం మానాలంటే కె రాంప్ ఓ రేంజ్ లో హిట్టవ్వాల్సిందే.




# శ్రద్ధాకపూర్.. షాకింగ్ పోస్ట్ వైరల్

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్ అందరికీ సుపరిచితమే. ఆమె గత ఏడాది 'స్త్రీ–2' సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ సాధించింది. ప్రస్తుతం ఈ అమ్మడు 'స్త్రీ–3' మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇక శ్రద్ధా పర్సనల్ లైఫ్ విషయానికొస్తే.. ఈ అమ్మడు గత కొద్ది కాలంగా ప్రముఖ స్క్రిప్ట్ రైటర్ రాహుల్ మోడీతో డేటింగ్ చేస్తున్నట్లు ఎన్నో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈక్రమంలోనే ఆమె కూడా పలు పోస్టులు షేర్ చేయడంతో డేటింగ్ వార్తలకు బలం చేకూరినట్లు అయింది. అంతేకాకుండా పలు ఈవెంట్లకు జంటగా హాజరవుతూ నిత్యం వార్తల్లో నిలుస్తున్నారు.వీరి డేటింగ్‌కు సంబంధించి ఏదో ఒక న్యూస్ వస్తూనే ఉంటుంది. కానీ వీరు మాత్రం అధికారికంగా ప్రకటించడం లేదు. తాజాగా, శ్రద్ధా కపూర్ ఓ పోస్ట్ ద్వారా రిలేషన్‌షిప్‌పై క్లారిటీ ఇచ్చింది. మీ కోపాన్ని, చిరాకును భరించే వ్యక్తి మీ లైఫ్‌లో ఎవరు అంటూ క్యాప్షన్ పెట్టింది. అంతేకాకుండా రాహుల్‌ను ట్యాగ్ చేసింది. దీంతో అంతా కాబోయే భర్త తన కోపాన్ని, చిరాకును కంట్రోల్ చేసే వ్యక్తి అని చెప్పకనే చెప్పిందని అంటున్నారు. ఈ పోస్ట్ క్షణాల్లో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో అది చూసిన వారు కొందరు రిలేషన్‌షిప్‌ను కన్ఫార్మ్ చేసిందని చర్చించుకుంటుంటే.. మరికొందరు అప్పుడే కంగాట్స్ చెబుతున్నారు.

## అభిమానులను సర్‌ప్రైజ్ చేయాలనుకుంటున్నా.. క్యూరియాసిటీ పెంచుతున్న తమన్నా కామెంట్స్



తెలుగు, హిందీతోపాటు వివిధ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది తమన్నా భాటియా బాహుబలి సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో స్టార్ డమ్ అందుకున్న ఈ భామ ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న మోస్ట్ పాపులర్ నటీమణుల్లో టాప్‌లో ఉంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. సినిమా సినిమాకు గ్లామర్ డోస్ పెంచుతూ.. కొత్త హీరోయిన్లకు గట్టిపోటీనిస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుంది. నెట్టింట సూపర్ క్రేజ్ ఉన్న ఈ ముద్దుగుమ్మ తన బరువుకు సంబంధించి ట్రోల్స్ బారిన పడింది. అయితే ఆ ట్రోల్స్‌కు ఏమాత్రం స్పందించకుండా సైలెన్స్‌ను మెయింటైన్ చేస్తూ వస్తోంది తమన్నా. కానీ తనపై వస్తున్న ట్రోల్స్‌ను మనసులో పెట్టుకొని క్రమం తప్పకుండా వర్కవుట్స్ చేయడమే కాకుండా కఠినమైన ఫిట్‌నెస్ మంత్రను ఫాలో అవుతూ మళ్లీ మునుపటి లుక్‌లోకి మారిపోయింది. ఓ ఇంటర్వ్యూలో తమన్నా మాట్లాడుతూ.. తాను మరింత సన్నగా మారాలని లక్ష్యంగా పెట్టుకున్నానని చెప్పింది. మరింత నాజూకుగా, స్లిమ్‌గా తయారై రాబోయే సినిమాల్లో అభిమానులను సర్‌ప్రైజ్ చేయాలని ప్లాన్ చేసుకున్నట్టు చెప్పింది. మొత్తానికి మిల్కీ బ్యూటీ మళ్లీ పాత రోజులను గుర్తు తెచ్చేలా సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేయబోతుందని తాజా కామెంట్స్ క్లారిటీ ఇచ్చేస్తున్నాయి. తమన్నా చివరగా ప్రైమ్ వీడియో సిరీస్‌తో ప్రేక్షకులను పలుకరించింది. తమన్నా ట్రాన్స్‌ఫార్మేషన్ ఇప్పటికే సూపర్ క్రియేట్ చేస్తుండగా.. సిల్వర్ స్క్రీన్‌పై తమన్నా కొత్త లుక్ చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# 'శివ' రీ-రిలీజ్ ప్రకటన.. రెడీగా ఉండండి: నాగార్జున

అక్కినేని నాగార్జున నటించిన చిత్రాల్లో 'శివ' చాలా ప్రత్యేకం. ఈ చిత్రం రీరిలీజ్ కోసం అభిమానులు చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇదే సినిమాతో రామ్‌గోపాల్ వర్మ దర్శకునిగా పరిచయమయ్యారు. అక్కినేని వెంకట్, యార్లగడ్డ సురేంద్ర నిర్మించిన ఈ సినిమా 1989 అక్టోబర్ 5న రిలీజై బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఇళయరాజా సంగీతంలో ఈ సినిమా మ్యూజికల్ హిట్‌గానూ నిలిచింది. ఈ సినిమాని 'శివ' (1990) పేరుతోనే హిందీలో రీమేక్ చేసిన రామ్‌గోపాల్ వర్మ అక్కడ కూడా హిట్ అందుకున్నారు. ఇప్పుడు తెలుగులో మరోసారి వెండితెరపైకి రానుంది. 35 ఏళ్ల తర్వాత 'శివ' మళ్లీ ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయిపోయింది. నేడు (సెప్టెంబర్ 20) అక్కినేని నాగేశ్వరరావు 101వ జయంతి సందర్భంగా శివ రీరిలీజ్ విడుదలను నాగార్జున ప్రకటించారు. నవంబర్ 14న శివ వస్తున్నాడంటూ నాగ్ ఒక పోస్టర్‌తో ప్రకటించారు. మరోసారి సైకిల్ చైన్ చేతికి చుట్టి బాక్సాఫీస్ వద్ద వసూళ్లు సాధించేందుకు శివ రానున్నాడంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. సైకిల్ చైన్ చేతికి చుట్టి విలన్లను రఫ్ఫాడించే ట్రెండ్ సెట్ చేసిన చిత్రం 'శివ'. నాగార్జున హీరోగా నటించిన ఈ చిత్రంలో అమల హీరోయిన్‌గా నటించారు. కాలేజీలో విద్యార్థుల మధ్య గొడవలు, గ్యాంగ్‌లు, రాజకీయ నాయకులు తమ అవసరాల కోసం స్టూడెంట్స్‌ని ఎలా ఉపయోగించుకుంటారు? విద్యార్థుల మధ్య ఎలాంటి గొడవలు సృష్టిస్తారు? ఇలాంటి సామాజిక అంశాల నేపథ్యంలో ఈ సినిమాని తెరకెక్కించి సరికొత్త ట్రెండ్‌ని సృష్టించారు వర్మ.